
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com
నిజామాబాద్
16 సోమవారం 28 ఆగస్టు 2017



వసతి గృహాల్లో న్యూట్రిషన్ గార్డెన్‌లు



మద్నూర్ బీసీ వసతి గృహంలో సాగవుతున్న ఆకు కూరలు

- బాన్సువాడ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా అమలు
- రాష్ట్రంలోనే ప్రథమంగా కామారెడ్డి జిల్లాలో ప్రారంభం
- కొన్ని వసతి గృహాల్లో పండిన కూరగాయలతోనే వంటలు
- ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న మంత్రి పోచారం -7లో

ఇంధనం బాదుడు!




పెట్రోల్, డీజిల్ ధరలు గప్‌చుప్‌గా పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల ఆధారంగా డీజిల్, పెట్రోల్ ధరల్లో రోజువారీ హెచ్చుతగ్గుల కారణంగా ఇం'ధనం' బాదుడు మరింత అధికమైంది. నెలన్నర వ్యవధిలోనే తెలియకుండానే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.4 ధర పెరిగింది. గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు రూపాయి, రెండు రూపాయలు పెరిగితే ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు రోడ్డెక్కేవి. కానీ, నేడు నిత్యం ధరలు పెరుగుతున్నా తెలియని దుస్థితి నెలకొంది. ఈ పెంపు రూపాయల్లో కాకుండా పైసల్లో ఉండడంతో పెంపు భారం తెలియకుండానే బాదుడు మాత్రం కొనసాగుతోంది. ఈ పరిణామం పేద, మధ్యతరగతి వర్గాలకు ఊపిరాడకుండా చేస్తోంది. ఈ ధరలు మున్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

◆ బోధన్

- గప్ చుప్‌గా పెట్రో వడ్డన
- నెలన్నరలో పెట్రోల్‌పై ఐదు రూపాయల పెంపు
- నాలుగు రూపాయలు పెరిగిన డీజిల్ ధర
- రోజువారీ హెచ్చుతగ్గులతో అంతుచిక్కని పరిస్థితి
- మున్ముందు ఇంకా పెరగొచ్చంటున్న వ్యాపారులు
- సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తప్పని భారం
- కేంద్రం స్పందించాలని వేడుకోలు

2





విఘ్నరాజాయా.. వైవిధ్య రూపాయా..

- జిల్లాలో వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్న గణనాథుల ప్రతిమలు
- ప్రత్యేక ఆకృతులలో తయారు చేయించిన మండళ్ల నిర్వాహకులు
- నగరంలో భారీ ఆకారం, అలంకరణతో కనువిందు చేస్తున్న పలు ప్రతిమలు

9

అన్నదాతకు ఊరట!

- కొత్త ధరలతో అందుబాటులోకి వచ్చిన ఎరువులు
- జీఎస్టీ మినహాయింపుతో తగ్గిన భారం
- నూతన ఎమ్మార్పీతో మార్కెట్‌లో విక్రయం
- ఆనందం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతాంగం

జీఎస్టీ మినహాయింపుతో ఎరువుల ధరలు కొంత మేర తగ్గాయి. గతంలో ఎరువులపై ఐదు శాతం వ్యాట్, ఒక శాతం ఎక్సైజ్ డ్యూటీ మొత్తం ఆరు శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. మొదట జీఎస్టీ అమలులోకి రాకముందు ఎరువులపై 12 శాతం పన్నును నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అన్నదాతల ఆందోళనతో జీఎస్టీ మండలి పన్నును ఐదు శాతానికి పరిమితం చేసింది. దీంతో, గతంతో పోల్చుకుంటే ఎరువుల ధరలు తగ్గాయి. ప్రస్తుతం ఎమ్మార్పీకే ఎరువులు లభిస్తుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



2

నిండు కుండలా.. పోచారం ప్రాజెక్టు

- 20.5 ఫీట్లకు గాను 20.2 ఫీట్లకు చేరిన ప్రాజెక్టు నీటి మట్టం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

16

గోదావరిలో పెరిగిన నీటిమట్టం



కందకుర్తి వద్ద నిండుగా ప్రవహిస్తున్న గోదావరి

రెంజల్: మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. శనివారం రాత్రి పలుచోట్ల భారీ వర్షం కురియడంతో కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి నిండుగా ప్రవహిస్తుంది. వాగులు, వంకలు నీటితో పరవళ్లు తొక్కుతూ గోదావరిలో కలుస్తున్నాయి. తాడ్‌బిలోలిలో చాకలి సాయమ్మకు చెందిన పెంకుటిల్లు వర్షం ధాటికి కూలిపోయింది. రెంజల్‌లో మొండివాగు రోడ్డుపై నుంచి నీరు ప్రవహించడంతో ఎడపల్లి, రెంజల్‌కు రాకపోకలకు నిలిచిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

రేపు డొంకేశ్వర్‌లో పల్లెనిద్ర

● హాజరుకానున్న ఎంపీ కల్వకుంట్ల కవిత



డొంకేశ్వర్‌లో సభాస్థలిని పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు


నంది పేట: మండలంలోని డొంకేశ్వర్ గ్రామంలో మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు సభాస్థలిని పరిశీలించారు. పల్లెనిద్రలో భాగంగా ఆర్‌వీఎం కింద పది లక్షల రూపాయలతో నిర్మించిన పాఠశాల భవనం, పదహారు లక్షల రూపాయలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ప్రారంభం, అలాగే మిషన్ భగీరథ కింద మంజూరైన ఓహెచ్ఎస్ఆర్, రూ.22.50లక్షలతో నిర్మించనున్న ఎల్లమ్మ ఆలయం, సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. సభాస్థలిని పరిశీలించినవారిలో మండల పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్, సర్పంచ్ హరిదాస్, లిఫ్ట్ చైర్మెన్ బాపూరావు, సొసైటీ డైరెక్టర్ బార్ల పెద్దసాయరెడ్డి, నాయకులు మనోజ్‌రావు, లోక లక్ష్మణ్, గోక శ్రీనివాస్‌రెడ్డి, బార్ల నాగిరెడ్డి, భరత్ రాజ్, వీడీసీ సభ్యులు ఉన్నారు.

ఇం'ధనం' బాదుడు

● నెలన్నరలో పెట్రోల్‌పై ఐదు రూపాయల పెంపు ● డీజిల్‌పై నాలుగు రూపాయలు..

● గప్‌చుప్‌గా పెట్రో వడ్డన ● రోజువారీ హెచ్చుతగ్గులతో అంతుచిక్కని పరిస్థితులు

బోధన్: ఇంధనం బాదుడు గుర్తు తెలియకుండానే కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల ఆధారంగా డీజిల్, పెట్రోల్ ధరలు రోజువారీ హెచ్చుతగ్గులుండే పరిస్థితులతో ఇంధనం బాదుడు మరింత అధికమైంది. గత నెలన్నర వ్యవధిలో నొప్పిలేకుండానే ఇంధనం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూపాయి, రెండు రూపాయలు పెరిగితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు రోడ్డెక్కేవి. నిత్యం ఆందోళనలు కొనసాగేవి. కానీ నేడు రోజూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ పెంపు రూపాయల్లో కాకుండా పైసల్లో ఉండటంతో పెంపు భారం తెలియకుండానే బాదుడు మాత్రం కొనసాగుతోంది. రోజురోజుకూ ఐదు నుంచి పది పైసలు పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో నెలన్నర వ్యవధిలో పెట్రోల్‌పై లీటరుకు ఐదు రూపాయల ధర పెరిగింది. డీజిల్‌పై లీటరుకు నాలుగు రూపాయలు వడ్డన సాగింది. అంటే నొప్పి భారం తెలియకుండానే ఇంధనం బాదుడు ఎంచక్కా కొనసాగుతోంది. ఈ పరిణామాలు పేద, మధ్య తరగతి వర్గాలను ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో పెట్రోల్ ధర లీటరుకు 74 రూపాయల 24 పైసలు కాగా, డీజిల్ ధర 63 రూపాయలు. నెలన్నర కిందట పెట్రోల్ ధర 69 రూపాయలు కాగా, డీజిల్ ధర 59 రూపాయలు లీటరుకు ఉండేది. ఇంధనం బాదుడు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌తో ధరలు ముడిపడివున్నాయంటూ రోజువారీ డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోతుండటం పేద, మధ్య తరగతి వర్గాలకు మోయలేని భారంగా మారుతుంది. గప్‌చుప్‌గా కొనసాగుతున్న ఈ పెట్రో వడ్డన ఎవరికీ అంతుచిక్కడం లేదు. మున్ముందు ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు వాపోతున్నాయి. గతంలో ఒకేసారి ధర పెరిగితే ఆందోళనలు దేశవ్యాప్తంగా కొనసాగేవి. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు రోడ్డెక్కి ప్రభుత్వాల తీరును ఎండగట్టేవి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు ప్రభుత్వాలే కారణమంటూ నిలదీసేవి. కానీ నేడు ధరలు రోజువారీ పెరుగుతుండటం సామాన్య ప్రజలు నిశితంగా గమనిస్తేనే గానీ అంతుచిక్కడం లేదు. రోజువారీ పైసల పెంపు కావడంతో ఒకేసారి పెంచినట్టు భారం కనిపించడం లేదు. ఇంధన ధరల వడ్డన ప్రజలపై తీవ్ర ప్రభావాన్నే చూపుతుంది. ఒక్క మన జిల్లాలోనే ఈ ధరల పెంపు కోట్లాది రూపాయల భారాన్ని ప్రజలపై మోపుతుంది.



● గప్‌చుప్‌గా పెంపు

అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా రోజువారీ పెట్రోల్, డీజిల్ ధరలు హెచ్చుతగ్గులుంటాయని ప్రభుత్వాలు చెబుతూ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం ఖాయమని సంకేతాలు పంపాయి. రెండు నెలల కిందట ఒకేసారి డీజిల్, పెట్రోల్‌పై ఐదైదు రూపాయల వరకు తగ్గింపు చూపాయి. ధరలు ఒకేసారి తగ్గడంతో ప్రజలు సంతోషపడ్డారు. కానీ ఈ సంతోషం వారికి మూన్నాళ్ల ముచ్చగానే మారింది. ఒకేసారి ధరలు తగ్గించి, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చు తగ్గులపై భ్రమలను తొలగించి, ప్రజల కళ్లకు గంతలు కట్టారు. ఆ తర్వాత రోజువారీ పెట్రో భారం మోపుతూ వచ్చారు. పెట్రోల్, డీజిల్‌పై నెలన్నర వ్యవధిలో నాలుగైదు రూపాయల వరకు పెంపుదల చేశారు. అయితే ఈ పెంపుదల ఒకేసారి కాకుండా రోజువారీ పైసల రూపంలో కావడంతో ప్రజలకు తెలియకుండానే గప్‌చుప్‌గా పెట్రో వడ్డన సాగిపోతూ వచ్చింది. ఒకేసారి ధర తగ్గిందన్న భ్రమలోనే ప్రజలున్నారు కానీ, రోజువారీ పైసల రూపంలో పెరుగుతున్న ఇంధన వడ్డింపును ప్రజలు గమనించలేకపోతున్నారు. చిట్టచివరకు గతంలో తగ్గించిన ధరకన్నా పెట్రోల్, డీజిల్ ధరలు ప్రస్తుతం పెరిగిపోయాయి.

● మున్ముందు మరింత వడ్డన..

పెట్రో బాదుడు మున్ముందు మరింత పెరిగే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు వాపోతున్నాయి. నెలన్నర వ్యవధిలో రోజుకు ఐదు పైసల నుంచి పది పైసలు పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ వస్తూనే ఉన్నాయి. పైసల రూపంలో పెంపు కావడంతో, పెంచిన భారం ఒకేసారి పడక ప్రజల నుంచి సైతం తిరుగుబాటు రావడం లేదు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలకు సైతం పెంపు బాదుడు అర్థం కావడం లేదు. రోజువారీ పెట్రోల్, డీజిల్ ధరలు హెచ్చుతగ్గుల వ్యవహారం సామాన్య ప్రజల పాలిట గుదిబండగానే మారుతోంది. ఇదే పరిస్థితులు మున్ముందు కూడా కొనసాగితే పెట్రోల్ ధర 80 రూపాయలు లీటరుకు దాటే అవకాశముంది. డీజిల్ ధర లీటరుకు 70 రూపాయలకు చేరుకోనుంది.

రైతులకు ఊరట

● కొత్త ధరలతో ఎరువులు ● జీఎస్టీతో తగ్గిన భారం

● నూతన ఎమ్మార్పీతో విక్రయం

● ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

నంది పేట: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావంతో ఎరువుల ధరలు కొంతమేరకు తగ్గాయి. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎరువులపై ఐదు శాతం వ్యాట్, ఒక శాతం ఎక్సైజ్ డ్యూటీ, మొత్తం ఆరు శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. మొదటగా జీఎస్టీ ఆమలులోకి రాకముందు ఎరువులపై 12 శాతం పన్నును నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. దీనికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అనేక పరిణామాల మధ్య జీఎస్టీ మండలి దానిని ఐదు శాతానికి పరిమితం చేసింది. దీంతో గతంలో ఎరువుల ధరలతో పోల్చుకుంటే ఒక శాతం తగ్గింది. వాస్తవానికి నిన్న, మొన్నటి వరకు పాత స్టాకునే అటు వ్యాపారులు, ఇటు పీఏసీఎస్ సిబ్బంది విక్రయించారు. ఇటీవల నూతన ఎమ్మార్పీ ధరలతో ఎరువులను కొన్ని కంపెనీలు సరఫరా చేశాయి. ఫలితంగా ఒక్కో బస్తాపై మూడు నుంచి పన్నెండు రూపాయల వరకు ధర తగ్గింది.



నందిపేటలో డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాకు

మొత్తమ్మీద జీఎస్టీ ప్రభావంతో వరితోపాటు వివిధ పంటలు సాగు చేసే రైతులకు ఒక శాతం ఊరట లభించింది.

ప్రస్తుత ఎరువుల ధరల వివరాలు ఇలా..

ఎరువు	పాతధర	కొత్తధర	వ్యత్యాసం	ఎరువు	పాతధర	కొత్తధర	వ్యత్యాసం
యూరియా	298	295	3	డీఏపీ	1,127	1,081	45
28-28-0	1,134	1,122	12	14-35-14	1,137	1,122	15
ఎంవోపీ	577	575	2	పాస్పేట్	361	358	3
20.20.0.13	882	873	9	12:32:16	1,091	1,061	30

1.13లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం

జిల్లాలో 2.60లక్షల మంది రైతులున్నారు. వీరు సుమారు 4.43లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేస్తున్నారు. ఇందుకోసం యూరియా, కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ పాస్పేట్ మొత్తమ్మీద 1.13లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగిస్తారని అంచనా.

ధరలు తగ్గించి విక్రయాలు

జీఎస్టీ ప్రభావంతో ఎరువుల ధరలు కొంత మేర తగ్గినా ప్రస్తుత కంపెనీలు ఎమ్మార్పీ కంటే తక్కువ ధరలకే డీలర్లకు సరఫరా చేస్తున్నారు. గత మూడేళ్లతో పోల్చుకుంటే వర్షాభావంతో చాలా మండలాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. అయితే కంపెనీలు మాత్రం ఎప్పటికప్పుడు విస్తీర్ణానికి తగ్గట్టుగా ఎరువులను ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో భారీగా నిల్వలు పెరిగిపోయాయి. ఇటీవలి వరకు పాత స్టాకునే విక్రయించారు.



ఎరువుల ధరలు మరింత తగ్గించాలి..

రైతులు ఉపయోగించే ఎరువుల ధరలను ప్రభుత్వం మరింత తగ్గించాలి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుకు అనుగుణంగా వీటి ధరలు తగ్గాలి. ఎరువులు ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంటలు పండించినా రైతుకు గిట్టుబాటు కావడం లేదు. వరి ధాన్యం బస్తా విలువ ఎంత ఉందో ఎరువు 50 కిలోల బస్తా ధర అంతే ఉండడంతో తీవ్రంగా నష్టపోతున్నాం.

- తాటికాయల సుభాష్, నంది పేట

మాదిగలంటే సీఎం కేసీఆర్‌కు లెక్కలేదు

● ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే తాడోపేడో తేల్చుకుంటాం ● స్పందించకుంటే ఉద్యమమే: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

ఖిల్లా: మాదిగలంటే సీఎం కేసీఆర్‌కు లెక్కలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చక వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ విమర్శించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితులంటే కేసీఆర్‌కు చిన్నచూపని, ఆయన అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఎమ్మార్పీఎస్‌కు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. దళితుల కోసం 10కోట్ల రూపాయలతో ఎస్సీ భవనాన్ని నిర్మిస్తానని చెప్పి ఇంత వరకు ఇచ్చిన మాటను అమలు చేయలేదని ఆరోపించారు. అదే రెడ్డి భవనానికి మూడు రోజుల్లో భూమిపూజ చేశారని అన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఆ దిశగా ముందుకెళ్లలేదని విమర్శించారు. మాదిగల సంక్షేమానికి ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. డప్పులు కొట్టి, చెప్పులు కుట్టే మాదిగలకు ఇప్పటివరకు పింఛన్ సదుపాయాన్ని కల్పించలేదన్నారు. ఏడాదిన్నరగా కేసీఆర్ చుట్టూ తిరిగినా స్పందించలేదని అన్నారు. సెప్టెంబరు 9, 2015న నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత సైతం డప్పుకొట్టే కార్మికులకు పింఛన్ సరైందని నిజామాబాద్ కలెక్టరేట్ మైదానంలో ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. డప్పు కార్మికులకు పింఛన్ సదుపాయం కోసం రాష్ట్రంలోని మంత్రులను కలిసినా ఫలితం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పదించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల ఆర్థికాభివృద్ధికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్

● 2న కోర్ కమిటీ సమావేశం

తెలంగాణ మాదిగల ఆధ్వర్యంలో సెప్టెంబరు 2న హైదరాబాద్‌లో కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలు రూపొందిస్తామని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా నాయకులు కొక్కెర భూమన్న, ఆర్.నాంపల్లి, డప్పు చంద్రయ్య, పోశెట్టి, రాంచందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మించాలి

● మంచిప్ప ప్రాజెక్టు ముంపు బాధితుల సమావేశంలో నిర్ణయం

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం వలన గ్రామ పంచాయతీలతో పాటు అనేక తాండాలు ముంపుకు గురవుతున్నాయి. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిచాలనుకుంటే ప్రాణహిత-చెవేళ్ల 20, 21 పాత డిజైన్ ప్రకారమే నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని నర్సింగ్‌పల్లి ఫిల్టర్‌బెడ్‌లో మంచిప్ప ముంపు బాధితులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ మండలపరిషత్ అధ్యక్షుడు కెతావత్ యాదగిరి హాజరయ్యారు. ఎన్నో సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న తమను ఇక్కడి నుంచి తొలగించడం చాలా దారుణమని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన ఇక్కడి నుంచి ఖాళీ చేసే సమస్యలేదని అవసరమైతే ఉధ్యమాన్ని చేపడతామని పలువురు గిరిజనులు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో 7తండాలతో పాటు రెండు గ్రామ పంచాయతీలను ఇక్కడి నుంచి తొలగించడం దారుణమన్నారు. అడవిని నమ్ముకుని బతుకున్న తాము ఈ ప్రాంతం కాకుండా వేరే ప్రాంతంలో జీవనం సాగించాలంటే కష్టమన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ప్రాణహిత-చేవేళ్ల పాత డిజైన్‌కే అనుమతులు ఇవ్వాలన్నారు. సోమవారం ఈ విషయమై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు గిరిజనులు తెలిపారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గిరిజనులు తదితరులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముంపు బాధితులు

ఎస్సారెస్పీలో భారీగా పెరిగిన వరద నీరు

మెండోర: ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు పెరుగుతుందని ప్రాజెక్టు డీఈ జగదీష్ ఆదివారం తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 26375వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుందని డీఈ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(90టీఎంసీలు) కాగా ఆదివారం సాయంత్రానికి 1069.40అడుగుల (27.738టీఎంసీలు) నీటి నిల్వ ఉందని, గత ఏడాది ఇదే సమయానికి 1074.00(37.379 టీఎంసీలు) నీటినిల్వ ఉందని జూన్ 1తేదీ నుంచి ప్రాజెక్టులోకి 19.877టీఎంసీలు వచ్చిందని ఆయన తెలిపారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలి

● ఐకేపీ సెర్ఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

కమ్మర్‌పల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కులను కాలరాసేవిధంగా కేంద్రం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు పర్చలని ఐకేపీ-సెర్ఫ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగారెడ్డి ఒక ప్రకటటనలో డిమాండ్ చేశారు. సీపీఎస్‌తో విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ వర్తించే అవకాశం లేకుండా పోతుందన్నారు. 2004లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆగమేఘాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు పర్చారన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ వల్ల న్యాయపరమైన అడ్డంకులు రాకుండా చట్టాలు తేవాలని ఆయన పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దు ఉద్యమానికి సెర్ఫ్ సంపూర్ణమద్దతు..

తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ అధ్వర్యంలో సీపీఎస్ రద్దు ఉద్యమానికి తెలంగాణ ఐకేపి-సెర్ఫ్ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దత్ ఇస్తున్నట్లు ఐకేపి-సెర్ఫ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రాజెక్టుల సమాచారం

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,069.40	90.31	27.738	26,375	50
నిజాంసాగర్	1,405.00	1,384.50	17.802	2.320	824	1,742

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,200
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,800
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : వివేకం - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : అర్జున్‌రెడ్డి - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - వీఐపీ-2 - 10.50, 7.35, 10.35
ఆనందో బ్రహ్మ - 1.30.. అర్జున్‌రెడ్డి - 4.00
స్క్రీన్ 2 - అర్జున్‌రెడ్డి - 10.20 వివేకం - 04.40
జయ జానకి నాయక - 1.40, 7.40
ఆనందోబ్రహ్మ - 10.30
స్క్రీన్ 3 - అర్జున్‌రెడ్డి - 9.50, 1.20, 7.25, 10.45
నేనే రాజు - నేనే మంత్రి - 4.35

- నిజామాబాద్ అర్బన్

ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరు పిల్లలకు గాయాలు

నవీపేట: మండలంలోని పొతంగల్ పంచాయతీ పరిధిలోని శివతండాలో ఆదివారం సాయంత్రం ట్రాక్టర్‌ట్రాలీ బోల్తా పడటంతో ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. శివతండాలో మూడునెలల క్రితం నూతనంగా సీసీరోడ్డు వేయగా దీనికి ఇరువైపులా మొరంను కాంట్రాక్టర్ వేయలేదు. దీంతో అదేతండాకు చెందిన కేతవత్‌పీర్యా తన ట్రాక్టర్‌లో మొరం తీసుకువచ్చి రోడ్డుపక్కన పోయడానికి ప్రయత్నించగా ట్రాక్టర్ అదుపు తప్పడంతో ట్రాలీబోల్తాపడింది. ఈ సంఘటనలో అక్కడే నలుగురు పిల్లలు ఆడుకుంటుండగా సోహం అనే మూడు సంవత్సరాల బాలుడితో పాటు నితేష్ అనే 9సంవత్సరాల బాలుడికి గాయాలయ్యాయి. వెంటనే వీరిని జిల్లాకేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో గాయపడ్డ పిల్లలకు ఎటువంటి ప్రమాదం లేదని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శివతండాలో వేసిన సీసీరోడ్డుకు ఇరువైపులా మొరాన్ని వేసి చదును చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బోల్తాపడిన ట్రాక్టర్ ట్రాలీ

తమిళనాడు పర్యటనలో గడుగు

నిజామాబాద్ అర్బన్: తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా రిటర్నింగ్ అధికారిగా నియమితుడైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ రెండు రోజులుగా ఆ జిల్లాలో పర్యటిస్తున్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ రిటర్నింగ్ అధికారులను ఆదివారం ఆయన నియమించారు. పార్టీ బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాస్థాయిలో పలు విభాగాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. జిల్లా రిటర్నింగ్ అధికారిగా నియమితుడైన తర్వాత గడుగు రెండవసారి ఆ జిల్లాలో పర్యటిస్తున్నారు. పార్టీ బలహీనంగా ఉన్న రాష్ట్రాలలో ఏఐసీసీ సీనియర్ నాయకులను జిల్లా రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్రాస్, మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

'లక్ష్మీ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయాలి'

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 1065అడుగుల వద్ద నిర్మించిన లక్ష్మీ లిఫ్ట్ ద్వారా ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగంపేట్ ముత్తెన్న ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీరున్నందున కాలువలకు నీటి విడుదల చేయాలని అన్నారు. ప్రాజెక్టులో 1066 అడుగులు నీటిమట్టం ఉంటే నీటి విడుదల చేయవచ్చని, ప్రస్తుతం ఎస్సారెస్పీలో 1070 అడుగుల మేర నీరున్నా విడుదల చేయకపోవడమేంటని ప్రశ్నించారు. అధికారులు స్పంధించి లక్ష్మి కాలువ ద్వారా నీటి విడుదల చేయాలని అన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఆర్మూర్
నిజామాబాద్ । సోమవారం 28 ఆగస్టు 2017
ఆర్మూర్ । నందిపేట । మాక్లూర్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీవైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

అక్టోబరు 2 వరకు వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం



గోపి బాబు, ఈవోపీఆర్డీ

ఆంధ్రజ్యోతి: స్వచ్ఛబారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాలు మండలంలో ఎలా జరుగుతున్నాయి. ?

ఈవోపీఆర్డీ: మండలంలోని ఆరు గ్రామాల్లో 100 శాతం పనులు పూర్తయ్యాయి. మిగితా గ్రామాల్లో 85 శాతం పనులు కాగా మిగతా 15 శాతం పనులను అక్టోబర్ రెండు వరకు పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎస్సీ కార్పొరేషన్ టార్గెట్ ఎంత ? ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ?

ఈవోపీఆర్డీ: ఎస్సీ కార్పొరేషన్ మండల టార్గెట్ 48 కాగా ఆన్‌లైన్ ద్వారా గ్రామ పంచాయతీ తీర్మాణంలో 138 దరఖాస్తులు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: మూడు చక్రాల బండ్లు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద నిరుపయోగంగా ఉన్నాయి. ?

ఈవోపీఆర్డీ: కొన్ని గ్రామాల్లో నిరూపయోగంగా ఉన్న మాట వాస్తవమే. ఈజీఎస్ కూలీల ద్వారా అన్ని గ్రామాల్లోని మూడు చక్రాల వాహనాలు పని చేస్తాయి.

ఆంధ్రజ్యోతి: 15 శాతం పనులు పూర్తి కాని వారిపై ఎలాంటి చర్యలు తీసు కుంటారు ?

ఈవోపీఆర్డీ: ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల పింఛన్లను సంక్షేమ పథకాలను తీసివేస్తాం. -మాక్లూర్

లెన్స్ స్టోరీ

మినీ ట్యాంక్‌ను వినియోగంలోకి తెచ్చేదెప్పుడో?



నిరుపయోగంగా మారిన మినీ ట్యాంక్

మండలంలోని గంగారమంద గ్రామ సచివాలయ పరిధిలోని మెట్టు గ్రామంలో మినీ మంచినీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. దీంతో ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో బోరువేసి మంచినీటి ట్యాంకును వినియోగంలోకి తీసుకువచ్చి మంచినీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. -మాక్లూర్

ఉత్సవ విగ్రహాల్లా
చేతిపంపులు!

- ఇబ్బందులెదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్

జర దేఖో..



మామిడిపల్లి పాఠశాలలో ..



ముల్లంగి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చేతి పంపు

మాక్లూర్ : ప్రభుత్వం ప్రజల దాహార్తి తీర్చేందుకు లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్న మారుమూల పల్లెల్లో మాత్రం నీటి సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. విద్యుత్ కోరత ఉన్నప్పుడు విద్యుత్ లేనిచోట చేతి పంపులను ఏర్పాటు చేశారు. కాని చేతిపంపులు ప్రస్తుతం అన్ని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్నాయి. ఏ వాడల్లో చూసి ఉత్సవ విగ్రహంగానే దర్శనమిస్తున్నాయి. మరుమ్మత్తులకు నోచుకోకుండా చేతి పంపులు నిరుపయోగంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. మండలంలో మొత్తం నాలుగువందల డెబ్బై చేతిపంపులను గాను గతంలో వర్షాలు కురువక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో సుమారు 100 చేతిపంపులను తీసివేశారు. అంతే కాకుండా మైనర్ రిపేరుల కారణంగా మరో 200 చేతి పంపులు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. సుమారు 150 చేతిపంపులు మాత్రమే పని చేస్తున్నాయి. ఇటీవల కురిసిన బారి వర్షాలకు భూగర్భ జలాలు పెరిగినా చేతిపంపులను పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండల కార్యాలయం నుంచే చేతి పంపులకు మెకానిక్ ఉండేవాడు. గత కొంతకాలం క్రితం అట్టి పోస్టులను తీసివేయడంతో ఇటీవల కాంట్రాక్టుపై ఒక మెకానిక్‌ను నియమించారు. మెకానిక్‌కు జీతం ఇవ్వకపోవడంతో వెళ్లిపోయారు. చేతిపంపుల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీ వారే తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. చేతిపంపుల మరమ్మతులను 14 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఖర్చు చేయాలని సూచించినా వాటిని పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. భూగర్జ జలాలు పెరిగినందున అధికారులు ముందస్తు చర్యలు ప్రారంభించి నిరుపయోగంగా ఉన్న చేతిపంపుల వివరాలను సేకరించి వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న చేతిపంపులకు మరమ్మతులు చేయించాలి..



విద్యుత్ లేని సమయంలో చేతిపంపులు ఎంతో ఉపయోగపడుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో చేతిపంపులు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే చేతిపంపులకు మరమ్మత్తులు చేపట్టాలి. - శ్రీనివాస్ రావు, ముల్లంగి

'సర్వీసు నిబంధనల కేసు పరిష్కారానికి చొరవ చూపాలి '

ఆర్మూర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ పరిష్కారానికి కృషి చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రాజన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దసరా సెలవులలోనే ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపడతామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చినప్పటికీ అందుకు తగిన విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో లక్షా 20 వేల మంది ఉద్యోగుల, ఉపాధ్యాయుల కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

ఆలూర్ దేవాంగ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం ఆలూర్ దేవాంగ సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా శంకర్, కార్యదర్శిగా నవీన్, కోశాధికారిగా గంగామోహన్, అకౌంటేంట్‌గా నారాయణ, కార్యవర్గ సభ్యులుగా నారాయణ, ప్రశాంత్, రాకేష్, పురుషోత్తం, శేఖర్, రవి, రాములు, రాజ్ కుమార్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

గణేష్ మండపాల వద్ద పోలీసుల తనిఖీలు



బాంబుస్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేస్తున్న దృశ్యం

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని పెద్దబజార్, చిన్నాబజార్, హుస్నాబాద్ ప్రాంతాలల్లో గల పలు గణేష్ మండపాల వద్ద ఎస్సై సంతోష్ సమక్షంలో ఆదివారం పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మండపాల నిర్వాహకులకు సూచనలు చేశారు. గణేష్ కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపాల వద్దనే నిద్రించాలని అన్నారు.

పెర్కిట్‌లో ఉచిత దంత వైద్య శిబిరం



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పెర్కిట్ గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం ఆవరణలో ఆదివారం ఆర్మూర్ డెంటో కేర్ దంతవైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు ఎండి వికాసుద్దీన్, అజారుద్దీన్, ఆవేజ్, డాక్టర్ సిరాజ్‌లు రోగులను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా దంతాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్రించే ముందు తప్పని సరిగా బ్రెష్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

'బీడీ పరిశ్రమను జీఎస్టీ నుంచి మినహాయించాలి'



మాట్లాడుతున్న బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి

ఆర్మూర్ రూరల్ : జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలూరులో ఆదివారం నిర్వహించిన బీడీ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అతి పెద్ద పరిశ్రమ బీడీ పరిశ్రమ అని పేర్కొన్నారు. తెలంగాణలో 7లక్షల మంది దేశవ్యాప్తంగా 50లక్షల మంది బీడీ కార్మికులున్నారని తెలిపారు. పోగాకు పండించే రైతుల, కూలీలు కలిసి మొత్తంగా కోటి 50 లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తోందన్నారు. లక్ష లాది మంది కార్మికులున్న బీడీ పరిశ్రమను నాశనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నరేందర్ విమర్శించారు. బీడీ కట్టలపై ఆరోగ్యం హెచ్చరికల బొమ్మను ముద్రించాలని జీవో తెచ్చిన కేంద్రం ఇప్పుడు జీఎస్టీని బీడీ పరిశ్రమ 28 శాతం చెల్లించాలనడం అన్యాయమన్నారు. జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యశివాజి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళాశ్రీ ప్రసాద్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రేగుల్ల రాజనీకాంత్, నారాయణ, బీడీ కార్మికులు పాల్గొన్నారు.


నందిపేటలో అన్నదానం చేస్తున్న దృశ్యం

గణనాథుడికి ఘనంగా పూజలు


జడ కొప్పులాట ఆడుతున్న కళాకారులు


చింరాజ్‌పల్లిలో యంగ్ ప్రిన్స్ యూత్ గణేష్ మండలిలో పూజలు చేస్తున్న భక్తులు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పిప్రిలో హిందూ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆత్మకమిటీ చైర్మన్ ఆసపురం శ్రీనివాస్‌రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు. మామిడిపల్లిలోని మున్నూర్ కాపు పటేల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద సంఘ సభ్యులు అన్నదానం చేశారు. ముత్యంపల్లి కళాకారులు ప్రదర్శించిన జడకొప్పులాట ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. తాడు కొలాటం ద్వారా జడను అల్లడం అదె లయబద్ధంగా అ జడను విప్పడం చూపరులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల గంగారాం, ఆకుల రాజన్న, నరేష్, పోశెట్టి, తవ్వన్న, లింబన్న, గంగాధర్, నర్సింలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. గోవింద్‌పేట్‌లో గురడి రెడ్డి గణేష్ మండలి వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిస్ యూత్ సభ్యులు అప్పాల గణేష్, కొప్పెల గోవర్దన్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ప్రిన్స్ యూత్ గణేష్ మండలిలో ప్రత్యేక పూజలు..

నంది పేట: మండలంలో చింరాజ్‌పల్లి గ్రామంలో ఆదివారం యంగ్ ప్రిన్స్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద భక్తులు యజ్ఞం నిర్వహించారు. పలువురు దంపతులలో మహా గణపతి హోమం, యాగం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం ప్రత్యేక, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమాలు చేసి భక్తులను ఆ కర్షించారు. ఈ కార్యక్రమంలో తోట సురేష్, గణేష్, అశోక్, సందీప్, రాజు, నర్సయ్య, భూమేష్, గంగాధర్, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణపతి మండపాల వద్ద భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద భజన పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

తెలంగాణ జాగృతి నూతన కార్యవర్గం ఎన్నిక

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ భవన్‌లో ఆదివారం తెలంగాణ జాగృతి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడిగా నూకల విజయ్ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆర్‌యమ్ టి. శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్ ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు బాలు శ్రీనివాస్, హరీష్, గోపాల్, అజయ్, గంజిశేఖర్ పాల్గొన్నారు.

నేడు వెల్మల్‌కు మంద కృష్ణ మాదిగ రాక

నంది పేట: మండలంలోని వెల్మల్ గ్రామానికి ఈ నెల 28న ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కలిగోట సంతోష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సరికెల పోశెట్టి, ఉత్సవ కమిటీ కన్వీనర్ మేతరి భోజన్నలు తెలిపారు. వెల్మల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరించడానికి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిలు ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, మేధావులు, ఉద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైలారం బాలు తెలిపారు. మంథని గ్రామంలో ఎస్సీ బహిష్కరణ, భూవివాదం విషయమై గ్రామానికి వచ్చి వివరాలు తెలుసుకుంటారని ఆయన తెలిపారు.

మంథనిలో వివాదాస్పద భూవివాదంలో కుదిరిన రాజీ

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో వీడీసీ సభ్యులకు, ఎస్సీ కులస్థులకు మధ్య ఉన్న భూవివాదంపై ఆదివారం రాజీ కుదిరినట్టు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. భూమిని దానంగా ఇచ్చిన దాత దామోదర్ రెడ్డి మంథని గ్రామానికి రాగ ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ శివకుమార్, తహసీల్దార్ రాజేందర్, ఇతర అధికారులు ఇరు వర్గాలతో కలిసి భూమిని పరిశీలించారు. దామోదర్ రెడ్డి భూమి సరిహద్దులు చూపించడంతో వివాదం సద్దుమనిగిందని ఆయన అన్నారు. గ్రామస్థులందరు కలిసి మెలసి ఉండాలని వారు గ్రామస్థులకు సూచించారు.


భూమిని పరిశీలిస్తున్న ఏసీఎం, ఆర్డీవో ఇతర అధికారులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ రాంమందిర్ పాఠశాలలో హోప్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో కౌన్సిలర్ పండిత్ ప్రేమ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గుండె వైద్య నిపుణులు ఆర్. గోపికృష్ణ వైద్యులు కిషోర్‌రెడ్డి , మారుతి కోళి, జేఎస్ కుమార్, వెంకట్ రమణరెడ్డి, ప్రశాంత్, జన్దిరావ్, గుండె, ఉపరితిత్తులు, మెదడు, వెన్నుపూస, కిడ్ని, సంబంధిత వ్యాధులకు సంబంధించిన 1050 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, బీపీ,షుగర్, పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, సంజయ్‌సింగ్‌బబ్లు, మల్యాల రా జబాబు, సుంకరి రంగన్న, పోల మధుకర్, దొండిశ్యాం, బోండ్ల సంతోష్, జోశ్రీనివాస్, ఎస్ జి శ్రీకాంత్, ఇన్‌చార్జిలు రాపులశేఖర్, సామమహిపాల్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, గడ్డం రంజిత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇక బయోమెట్రిక్!

- బీసీ వసతి గృహాల్లో అక్రమాలకు అడ్డుకట్ట
- డుమ్మాకొట్టే అధికారుల్లో గుబులు



కామారెడ్డి : ప్రభుత్వం ఎస్సీ వసతి గృహాల్లో రెండేళ్ల క్రితం నుంచే బయోమెట్రిక్ విధానం అమలుచేయడంతో విద్యార్థుల హాజరు శాతంతో పాటు, అక్రమాలకు అడ్డుకట్ట పడింది. ఫలితంగా బీసీ వసతి గృహాల్లోనూ ఈ విధానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వసతి గృహాల్లో చోటు చేసుకుంటున్న అక్రమాలకు కళ్లెం పడనుంది. ప్రస్తుతం వసతి గృహాల నిర్వాహకులు సమయపాలన పాటించకపోవడంతో పాటు స్థానికంగా ఉండడం లేదు. అధికారులు పర్యావేక్షణ కొరవడడంతో ఇష్టం వచ్చినప్పుడు వస్తూ వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయా వసతి గృహాల్లో బయోమెట్రిక్ అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్సీ వసతి గృహాల్లో రెండేళ్లుగా అమలులో ఉంది. సత్ఫలితాలు రావడంతో, ఈ విద్యా సంవత్సరం నుంచే బీసీ వసతి గృహాల్లో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సెప్టెంబర్ మొదటి వారం నుంచి బయోమెట్రిక్ ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం అవసరమున్న కంప్యూటర్లు, ప్రింటర్లు, బయోమెట్రిక్ యంత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. వసతి గృహాల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నా హాజరు శాతం ఎక్కువగా చూపించి కాస్మోటిక్ చార్జీలు, దుప్పట్ల నిధులు కాజేసేవారు. ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు. ఈ విధానంతో ఇలాంటి అక్రమాలకు తెరపడనుంది.

జిల్లాలో 1675 మంది విద్యార్థులు..

జిల్లాలో 18 ప్రిమెట్రిక్, 8 పోస్టు మెట్రిక్ వసతి గృహాలుండగా గతేడాది 1400 మంది విద్యార్థులు వసతి పొందారు. వీటిలో పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో 716 మంది, ప్రిమెట్రిక్ వసతి గృహంలో 684 మంది ఉండేందుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 275 మంది విద్యార్థులు చేరారు. వీటిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వసతి గృహాల వార్డెన్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోపాటు చాలా చోట్ల మెనూ ప్రకారం భోజనం అందించడంలేదు. ప్రవేశం పొందిన విద్యార్థులు రోజుల తరబడి వసతి గృహాలకు హాజరుకాకున్నా నిర్వాహకులు పూర్తి స్థాయిలో హాజరు శాతం నమోదు చేస్తూ నిధులు కాజేస్తున్నారు. కాస్మోటిక్ చార్జీలు, దుప్పట్లతో పాటు తప్పుడు లెక్కలు చూపుతూ అక్కమాలకు పాల్పడుతున్నారు. వసతి గృహాలు పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు 'మామూలు'గా వ్యవహరించడంతో అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. పలువురు వార్డెన్లు విధులకు హాజరు కాకుండా, అటెండర్లు, కుక్‌లే వసతి గృహాలను నిర్వహిస్తున్నారు. ఇలాంటి బయోమెట్రిక్‌తో పాటు కంప్యూటర్, ప్రింటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అక్రమాలకు తెర..

వసతి గృహాల్లో బయోమెట్రిక్ విధానం అమలుతో అక్రమాలకు తెరపడనుంది. బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రతో యంత్రాన్ని ఓపెన్ చేస్తారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం అల్పాహారం చేసే ముందు మధ్యాహ్న భోజనానికి ముందు రెండు సార్లు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్రలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్‌లో హాజరుశాతం నమోదవుతుంది. మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతో వసతి గృహాల నిర్వాహకులు సమయపాలన పాటించడంతోపాటు విద్యార్థుల హాజరు శాతం పెరగనుంది. విద్యార్థులకు అందించే భోజనం, ఇతరసామగ్రి లెక్కలు పక్కాగా ఉంటాయి.



జిల్లాలోని బీసీ వసతిగృహాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే బయోమెట్రిక్ మిషన్లు వచ్చాయి. జిల్లాలోని వసతి గృహాల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగడంతో బిగించలేదు.

త్వరలోనే అమలు చేస్తాం..

త్వరలోనే వసతి గృహాల్లో బయోమెట్రిక్ మిషన్లు బిగిస్తాం. ఈ విధానం అమలైతే వసతి గృహా నిర్వాహకుల్లో జవాబుదారీతనం పెరగడంతోపాటు విద్యార్థుల హాజరు శాతం పెరగుతుంది.

- దేవిదాస్, జిల్లా బీసీ సంక్షేమాధికారి, కామారెడ్డి

- వసతి గృహాల్లో పండిన కూరగాయలతోనే వంటలు
- రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాలో ప్రారంభం

బీసీ వసతి గృహాలు ఇక.. న్యూట్రిషన్ గార్డెన్‌లు

కామారెడ్డి: పౌష్టికాహారంతోనే అనారోగ్యాలను పారద్రోలవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి పదే పదే తన ప్రసంగాల్లో వివరిస్తుండడంతో ఆయన స్వంత జిల్లాలోనే సంక్షేమ, గురుకుల వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్‌లను ఏర్పాటు చేయాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్ సత్యానారాయణను ఆదేశించడంతో జిల్లాలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు బీజం పడింది. రాష్ట్రంలోనే జిల్లాలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు వసతి గృహాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ చొరవ చూపడంతో జిల్లాలో పలు వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు జరుగుతుంది. జిల్లాలో 95 వసతి గృహాలుండగా 54 వసతి గృహాల్లో న్యూట్రి షియన్ గార్డెన్ పనులు ప్రారంభమయ్యాయి. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతులతో కూరగాయల సాగు చేపట్టి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు పురుగుల పట్టిన కూరగాయలు, నాణ్యత లేని కూరగాయలు అందించడం వల్ల పౌష్టికాహార లోపంతో పలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఉదాహరణకు సిక్కిం రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోని ప్రతి వసతి గృహా అధికారులు ముందుకు వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జిల్లాలో 19 వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు పూర్తి కావడంతో అక్కడ సత్ఫలితాలను ఇస్తున్నాయి. మరో 20 వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్ పనులు కొనసాగుతున్నాయి. మరో 15 వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్ పనులు చేపట్టాల్సి ఉంది. ఆరోగ్య వంతమైన సమాజాన్ని తయారుచేయడానికి సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలు తీసుకుంటేనే రోగాలు దూరమవుతాయని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ సాగు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పోచారం పదే పదే గుర్తు చేస్తున్నారు. ఆయన మాటలకు జిల్లాలోని మారుమూల మండలాలైన జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పిట్లం, పెద్దకోడప్‌గల్, బీసీ వసతి గృహాల అవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌లను స్థానిక వసతి గృహా సంక్షేమాధికారులు జిల్లా బీసీ సంక్షేమాధికారి దేవిదాస్ సూచనలతో తూచా తప్పకుండా అమలు చేస్తున్నారు. జుక్కల్ బీసీ వసతి బాలుర వసతి గృహంలో ప్రస్తుతం బెండకాయలు, వంకాయలు కాత కాస్తున్నాయి. విద్యార్థులకు కూరగాయలు అందుబాటులోకి వచ్చాయి. అలాగే బిచ్కుంద, మద్నూర్ వసతి గృహాల్లో పాలకూర, బెండకాయ, వంకాయ కూరగాయల సాగును వసతి గృహ అధికారులు చేపట్టారు. వసతి గృహాల్లో లభిస్తున్న కూరగాయలతోనే విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్నారు. జుక్కల్ మండలంలో 2 బీసీ వసతి గృహాలు, మద్నూర్‌లో 2, బిచ్కుందలో 2, పిట్లంలో 1, పెద్ద కోడప్‌గల్‌లో 1, వసతి గృహాల్లో ప్రస్తుతం న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు జరగడంతో కూరగాయలు కూడా విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వసతి గృహాల్లో కూడా న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు కలెక్టర్ సూచనల మేరకు జిల్లా సంక్షేమాధికారులతో పాటు వసతి గృహ అధికారులు చొరవ చూపుతున్నారు. రాష్ట్రస్థాయిలోనే జిల్లా వసతి గృహాల ఆవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటులో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం..



వసతి గృహాల సమీపంలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుతో గార్డెన్‌లో పండించిన కూరగాయలు నాణ్యమైనవి, తాజా కూరగాయలు ఉండడంతో విద్యార్థులకు పౌష్టికాహారం మరింత నాణ్యంగా లభించే అవకాశం ఉంటుంది. ఇది మంచి అలోచన. వసతి గృహాల అవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపుతున్నాం.

- నాగమణి, బాలికల వసతి గృహ సంక్షేమాధికారి, కామారెడ్డి



జుక్కల్ బీసీ వసతి గృహం ఆవరణలో సాగు చేస్తున్న బెండకాయలు

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ► ....
2. వియోనిగం ► ....
3. భాతంసుప్ర ► ....
4. చాపంయతి ► ....

చుక్కలు కలపండి




నిజామాబాద్ నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు


సుభాష్ గణేష్ మండలి, సుభాష్‌నగర్ (14ఫీట్లు.. రూ.30వేలు)


విఘ్నేష్ గణేష్ మండలి (13 ఫీట్లు, రూ. 38వేలు)



విన్నూ గణేష్ మండలి (13 ఫీట్లు, రూ.16వేలు)


శ్రీగాంధీ గణేష్ మండలి (18 ఫీట్లు, రూ. 57వేలు)


రైల్వే గణేష్ మండలి (22 ఫీట్లు, రూ. 1లక్షా25వేలు)


సబ్‌కా గణేష్ మండలి (16 ఫీట్లు, రూ. 70వేలు)


శ్రీలక్ష్మీ గణేష్ మండలి (12 ఫీట్లు, రూ. 15వేలు)


హిందూ గణేష్ మండలి (14ఫీట్లు, రూ. 70వేలు)

లంబోదరాయా..

నిజామాబాద్‌లో వైవిధ్య రూపాల్లో కొలువైన గణపయ్య

నిజామాబాద్ జిల్లాలో విఘ్నేశ్వరుడు వైవిధ్య రూపాల్లో కొలువయ్యాడు. జిల్లా కేంద్రంలోని వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో గణనాథుడిని విశేషంగా అలంకరించారు. మండళ్లల్లో వినూత్న రీతిలో డెకరేషన్స్ చేయడంతో పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే ప్రజలు భక్తి శ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహిస్తున్నారు. మండళ్లు ఆధ్యాత్మిక శోభతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారాయి. నగర వీధులన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో.. పాటలతో హోరెత్తున్నాయి.

-ఫొటోలు : ఫొటోగ్రాఫర్, నిజామాబాద్


శ్రీ గణేష్ మండలి, అంబేద్కర్ కాలనీ (22 ఫీట్లు, రూ. 1లక్షా 30వేలు)


సిద్ధివినాయక గణేష్ మండలి (5ఫీట్లు, రూ. 10వేలు)


అప్నా గణేష్ మండలి (16ఫీట్లు, రూ. 50వేలు)


పార్వతీ పుత్ర గణేష్ మండలి, సుభాష్‌నగర్, (13ఫీట్లు, రూ.40 వేలు)

స్నేహా గణేష్ మండలి (21 ఫీట్లు, రూ.1లక్ష)




శ్రీ నవచైతన్య గణేష్ మండలి (12 ఫీట్లు, రూ. 17వేలు)


బద్రినాథ్ గణేష్ మండలి (12 ఫీట్లు, రూ. 20వేలు)

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



- లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
- విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
- మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
- ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
- సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
- ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
- బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
- జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM

సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR Forum Mall - 2.00PM	Asian Cine Square - 10.40, 1.40,7.25PM	T 11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	Asian - 10.40, 4.30,10.25PM
Asian GPR Multiplex - 4.40PM	BVK Multiplex - 10.15PM	SVC - 4.30,10.25
Asian - 1.40,7.30	Geetha Asian ఎ/సి - 1.40, 4.30,7.40PM	S2 - 12.10, 3.15,6.25,9.40
Asian Radhika - 7.40PM		

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికెల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి

70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00

Asian Lakshmikala Cinepride - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Asian GPR Multiplex - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
Asian అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
Asian Radhika రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
Asian Cine Square - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కోంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	T ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	BVK Multiplex ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	Asian హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	Geetha Asian - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	S2 - వరంగల్ 12.10,3.35,6.45PM
Big Cinemas Ameerpet అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

ఆసుపత్రిలో పాముకాటు, కుక్కకాటుకు మందులున్నాయి



సలాంద్ర మోహన్‌బాబు,
వైద్యాధికారి, మోర్తాడ్

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో కుక్క, పాము కాటుకు ఇంజక్షన్‌లు అందుబాటులో ఉన్నాయా ?

వైద్యాధికారి: ఆసుపత్రిలో కుక్కకాటుకు, పాముకాటుకు ఇంజక్షన్‌లు అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందిస్తున్నారా ?

వైద్యాధికారి: ఆసుత్రిలో ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆసుత్రిలో కాన్పులు చేస్తున్నారా ?

వైద్యాధికారి: ఆసుపత్రిలో సాధారణ కాన్పులు చేయడానికి అన్ని వసతులు ఉన్నాయి. అవసరమైతే సిజెరియన్ ఆపరేషన్‌లు చేయడానికి అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: 30 పడకల ఆసుపత్రిలో ఎంత మంది వైద్యులు ఉన్నారు.

వైద్యాధికారి: ఆసుపత్రిలో ముగ్గురు డాక్టర్‌లు వైద్యసేవలు అందిస్తున్నారు. మత్తు, డెంటల్, జనరల్ డాక్టర్‌లు ఉన్నారు. పిల్లల డాక్టర్ డిప్యూటేషన్‌లో ఉన్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది ఉన్నారా ?

వైద్యాధికారి: ఆసుపత్రిలో ముగ్గురు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారు. ఒక స్టాఫ్ నర్సు పోస్టు ఖాళీగా ఉంది. ముగ్గురు డిప్యూటేషన్‌లో ఉన్నారు.

-మోర్తాడ్

అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు పనులు

జర దేఖో!!



కంకర రోడ్డు ఇలా..



గుంతలమయంగా రోడ్డు ఇలా...

మోర్తాడ్: మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి మోర్తాడ్ గ్రామం వరకు ఉన్న డబుల్ రోడ్డు పనులు గత రెండు నెలల నుంచి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ రోడ్డు నిర్మాణానికి ఏడాదిన్నర క్రితం నిధులు మంజూరైన పనులు మాత్రం ఈ మధ్యనే ప్రారంభించారు. గతంలో అధ్వానంగా మారిన రోడ్డు పరిస్థితికి స్పందించిన మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 65 లక్షలు మంజూరు చేయించారు. మంజూరు చేయించినా ఏడాదిన్నరకు పనులు ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు డబుల్ రోడ్డు పనులు జరిగాయి. మిగతా రోడ్డుకు ఇరువైపులా కంకర వేసి అర్ధాంతరంగా వదిలేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై కంకర వేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోర్తాడ్ నుంచి భీమ్‌గల్, చౌట్‌పల్లి ప్రాంతాలకు ఇదే ప్రధాన రహదారి అయినందున రాకపోకలు అధికంగా ఉంటాయి. అధికారులు పట్టించుకోకపోవడమా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడమా తెలియడం లేదు. అధికారులు ఇప్పటికైన స్పందించి ఈ డబుల్ రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం అవసరం ఎంతైన ఉంది.

నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి..



రెండు నెలల నుంచి అర్ధాంతరంగా రోడ్డు పనులు నిలిపివేయడంతో కంకర రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి.

- జావీద్ , మోర్తాడ్

కంకర రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..



కంకర రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఆటోలో ప్రయాణికులను తీసుకువెళ్లే క్రమంలో ఆటోలు పాడవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి వాహనదారులు కష్టాలను తీర్చాలి.

- నాగరాజు, ఆటోడ్రైవర్

లెన్స్ స్టోరీ

ఆసంపూర్తిగా మహిళా భవనం



మండల కేంద్రంలోని గోవింద్‌రెడ్డి కాలనీలో మహిళా భవనం అసంపూర్తిగా ఉంది. భవనం దాదాపు పూర్తయినా తలుపులు, కిటికిలు మాత్రం ఏర్పాటు చేయలేదు. అంతేకాక భవనానికి ప్రహరీ నిర్మాణం కాలేదు. దీంతో నిరుపయోగంగా ఉన్న భవనం అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అధికారులు స్పందించి అధనం నిధులు మంజూరు చేయించి భవనాన్ని పూర్తి చేయాలని కాలని వాసులు కోరుతున్నారు.

-మోర్తాడ్

'డ్రిప్ పైపుల దూరం నిబంధనలు తొలగించాలి'



మాట్లాడుతున్న కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు

కమ్మర్‌పల్లి: డ్రిప్ పైపుల ఏర్పాటులో 120 సెంటిమీటర్ల దూర వ్యత్యాస నిబంధనలు తొలగించాలని కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు పడిగెల ప్రవీణ్ డిమాండ్ చేశారు. మండలంలోని హసాకొత్తూర్‌లో ఆదివారం స్థానిక రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాల క్రితం డ్రిప్‌ల కోసం దరఖాస్తులు చేసుకుని డీడీలు సైతం కట్టామని ప్రభుత్వం మాత్రం ఏవో కొర్రిలు పెడుతూ రైతులకు నిరాశ కలిగిస్తుందని ఆరోపించారు. ఒకపక్క వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటి పోయి సాగు నీరందక పంటలు ఎండి పోతున్నాయన్నారు. డ్రిప్ పైపులు సరఫరా అయితే రైతుల ఇబ్బందుల దూరమయ్యోవని అన్నారు. గతంలో రైతులు తమకు అనుకూలంగా డ్రిప్ పైపులు ఏర్పాటు చేసుకునే పద్ధతి కాదని ప్రభుత్వం నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. పాత పద్ధతినే అమలు చేయాలని కోరారు. డ్రిప్‌పైప్‌లపై ఏలాంటి జీఎస్టీ పడకుండా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులపై అధికారులు, ప్ర జాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించి ఆదుకోవాలన్నారు. రైతులు రఘురాజ్, సురేష్, సంతోష్, సంత రవి తదితర రైతులు పాల్గొన్నారు.

'సురేందర్‌రెడ్డి రాజకీయ జీవితం ఆదర్శప్రాయం'



వేముల సురేందర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్ : వేముల సురేందర్‌రెడ్డి రాజకీయ జీవితం ఆదర్శప్రాయమని మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పడిగెల గ్రామ శివారులో 63వ జాతీయ రహదారి సమీపంలో వేల్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద సురేందర్‌రెడ్డి అనుచరులు, అభిమానులు ఏర్పాటు చేసినా సురేందర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు రాజకీయాల్లో ఉన్న సురేందర్‌రెడ్డి నైతిక విలువలు పాటించారన్నారు. చివరి వరకు ప్రజాసేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన ఆత్మశాంతికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. బాల్కొండ నియోజక వర్గంలోని వివిధ మండలాల గ్రామాలనుంచి ప్రజాప్రతినిధులు రైతులు, వివిధ వర్గాలకు చెందిన పేదలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వర్గీయ సురేందర్‌రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ ఎంపీపీ రజిత బాల్‌రాజ్, జడ్పీటీసీ విమల హన్మంత్‌రావ్, వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టాపల్లి మహిపాల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, భీమ్‌గల్ మండలాల ఎం పీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్, సొసైటీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బుర్రకథ

ఆర్మూర్ అర్బన్ : గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆర్మూర్ పట్టణం జిరాయత్ నగర్ లో హన్‌మాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు గణేశ్ మండపంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన బుర్రకథ ఆకట్టుకుంది. జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌకే లింగం బృందంచే బుర్రకథ నిర్వహించారు. వినాయకుడి జీవిత చరిత్ర మహోత్సాహలను కను లకు కట్టినట్టుగా ప్రజలు వివరించారు. ఈకార్యక్రమంలో హన్‌మాన్ యూత్ కమటి సభ్యులు భాస్కర్, శేఖర్, విఠోభ శేఖర్, శ్రీనివాస్, రమేష్, జిందం నరహరి పాల్గొన్నారు.

నేడు భీమ్‌గల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

భీమ్‌గల్: మండల కేంద్రంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ప్రతాప్ తెలిపారు. మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో గల గ్రామ కమిటీ భవనంలో ఉదయం 9 గంటల నుంచి 12 వరకు ఈ ఉచిత క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపును ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యుఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

గణనాథుడికి ప్రత్యేక పూజలు

- గణేశ్ మండపాల వద్ద అన్నదానం
- భక్తులతో కిక్కిరిసిన మండళ్లు

మెండోరలో..

మెండోర: మండలంలో వాడవాడలా గణేష్ మండపాల వద్ద కొలువు దీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నెహ్రూ యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన బారి వినాయకుడి వద్ద రాక్‌స్టార్ యూత్ వినాయకుడి వద్ద టీఆర్‌ఎస్ నాయకుడు ముత్యాల సునిల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ రాక్‌యూత్ స్టార్ యూత్ అధ్యక్షులు సతీష్, రాజు,నోముల సాయరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సాయినాథ్, రాము, రాజశేఖర్, రాజు, మహేష్, ఆదిత్య, యువజన సంఘము సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్: మండల కేంద్రంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం లోని పద్మశాలీ సంఘం, నందీశ్వర యూత్, శ్రీరామ్‌నగర్, ఆంధ్రామేస్త్రి అసోసియేషన్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణపతి మండపాల వద్ద నిర్వాహకులు ఆదివారం అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు. బాల్కొండ, ముప్కా ల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. బాల్కొండ మండలం వన్నెల్(బి), ముప్కాల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గణపతి పూజ, సత్య నారాయణ వ్రతం అనంతరం అన్నదానం చేశారు. అదే విధంగా మండలాల్లోని గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణేష్ మండపాల వద్ద నిత్య పూజలు చేసి, నైవేద్యాలను సమర్పించారు. బాల్కొండ మండల కేంద్రంలో యువజన సంఘాలు ప్రతిష్ఠించిన మట్టి గణనాథులు ఆకట్టుకుం టున్నాయి.



మెండోరలో 16 ఫీట్ల వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



వన్నెల్(బి)లో మట్టి గణపతి వద్ద పూజలు చేస్తున్న సునీల్‌రెడ్డి

బాల్కొండ నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. సర్వ విఘ్నాలను తొలగించు గణనాథా అంటూ భక్తులు వేడుకున్నారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మెండోరలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం దృశ్యం



ముప్కాల్‌లో .

ఆదర్శం ఆ యువకుడు



వినయ్ తయారు చేసిన మట్టి గణపతి

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి తయారు చేసి అందరికి ఆదర్శంగా నిలిచాడు ఆ యువకుడు. బాల్కొండ మండలం వన్నెల్ (బి) గ్రామానికి చెందిన తలారి వినయ్ మట్టి గణనాథుడిని తయారు చేసి, మండపంలో ప్రతిష్ఠించాడు. మారుతున్న కాలానుగుణంగా కలుషితం అవుతున్న వాతావరణాన్ని తన వంతుగా కాపాడాలనే సంకల్పంతో నాలుగేళ్లుగా మట్టి గణపతిని తయారు చేసి గ్రామంలో ఔరా అనిపించుకుంటున్నాడు. ఆదివారం టీఆర్‌ఎస్ నేత ముత్యాల సునీల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

బుస్సాపూర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభం



డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మమత

మెండోర: మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో ఆదివారం ఎస్సీ, బీసీ కాలనీల్లో డ్రైనేజీ పనులను సర్పంచ్ జక్కుల మమత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసం దర్భంగా సర్పంచ్ మమత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే నిధులు (యునాని మాస్) రూ9లక్షల 17 వేల నిధులతో గ్రామంలో ఎస్సీ, బీసీ కాల నీల్లో డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగం పేట్ శేఖర్, ఉప సర్పంచ్ కొప్పెలా గంగారెడ్డి, టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సామ సాయారెడ్డి, వార్డు సభ్యులు గొల్ల సాయన్న, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రిమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోర మండల ప్రభుత్వ, ఎయిడెట్ అన్ని పాఠశాలల్లో చదువుతున్న 5 నుంచి టెన్త్ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో సీజీజీ. జీవోబీ. ఇన్‌లో దరఖాస్తు చేసుకుని కాపీని సంబంధిత ఎమ్మార్సీ, ప్రధానోపాధ్యాయులకు అందజేయాలన్నారు. రేషన్, ఆధార్, తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతా, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, ఫొటోలతో సెప్టెంబర్ చివరి నాటికల్లా అందజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్రోహ దినం పోస్టర్ల ఆవిష్కరణ



ముప్కాల్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బాల్కొండ: సెప్టెంబరు 1న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెన్షన్ విద్రోహదినం పోస్టర్లను ఆదివారం ముప్కాల్ మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ బిక్ష కాదని, అది ఒక హక్కు అని, కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నా కు ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, యూఎస్‌పీసీ నాయకులు రఘు, ప్రవీణ్, ఆనంద్, సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నందిపేట హైస్కూల్‌లో సమావేశమైన 1992-93 బ్యాచ్ విద్యార్థులు

ఆత్మీయంగా విద్యార్థుల పలకరింపు

- 1992-93 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం

నంది పేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1993-1993 ఎస్సెస్సీ బ్యాచ్‌లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత పాఠశాలకు చేరుకొని అప్పుడు చదువుకున్న గదులను పరిశీలించారు. పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఏ, బి సెక్షన్ల వారిగా పరిచయం చేసుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు, భార్య, పిల్లల వివరాల గురించి ఒకరి, నొకరు చెప్పుకున్నారు. త్వరలోనే పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు, గురువులతో సమ్మేళనం నిర్వహిస్తామన్నారు.

'చలో వెల్మల్‌ను విజయవంతం చేయాలి'

బాల్కొండ: నందిపేట్ మండలం వెల్మల్ లో డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహావిష్కరణ కోసం నిర్వహించిన చలో వెల్మల్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాల్కొండ, ముప్కాల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఉంగురాల రాజేశ్వర్, ఒగుల నర్సయ్య, కార్యదర్శి జంగం నర్సయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



PRASADS	ఎ/సి - 1.15,4.15,10.45
PVR	ఎ/సి - 1.35,7.20,10.20
PVR	బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR	- పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR	10.30,2.20,4.30,7.35,10.45
INOX	ఎ/సి - 2.00,4.35,10.15
INOX	ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemas Ameerpet	అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemas Shameerpet	ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis	కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis	ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis	ఎ/సి - 1.30,10.20
Cine Planet	కొంపల్లి 10.50,7.00,10.20
	దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN	ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN	- కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN	- అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA	రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX BVK	ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN	శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN	ఎ/సి - నిజామాబాద్
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2	ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


PRASADS	ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR	మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN	ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR	ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35		లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR	ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN	- కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR	10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN	ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX	బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN RADHIKA	రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX	కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN	గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemas Ameerpet	ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown	సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemas Shameerpet	ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN	షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis	11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN	- హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis	11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN	- నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis	11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI	ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	S2	ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet	సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM		
	దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30		

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మీ - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		

భానుమతి భానుమతి భానుమతీ...
నిన్ను చూసి పోయినాదే ఉన్నమతి

విజయవంతమైన 6వ వారం



అంజలి - సికింద్రాబాద్

PVR	- కూకట్‌పల్లి	Cinépolis	- కూకట్‌పల్లి
Cinemas Ameerpet	- అమీర్‌పేట్	Cine Planet	- కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

అంకాపూర్‌ను సందర్శించిన కరీంనగర్ రైతులు



పంటలను పరిశీలిస్తున్న కరీంనగర్ జిల్లా రైతులు

ఆర్మూర్ రూరల్: మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని ఆదివారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలం, లలితాపూర్ గ్రామానికి చెందిన రైతులు సందర్శించారు. గ్రామంలో రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న, పసుపు, కాకర, ఉల్లి, వేరుశనగ, కురగాయల పంటలు, నీటి స్టోరేజీ ట్యాంకులను పరిశీలించారు. పంటల సాగులో రైతులు అవలంభిస్తున్న విధానాలు, పంట మార్పిడి పద్ధతి, భూసారం పెంపునకు తీసుకుంటున్న చర్యలను గురడ్డిరెడ్డి సంఘం కార్యదర్శి కేకే.భాజన్న వారికి వివరించారు. అనంతరం మార్కెట్ యార్డును సందర్శించి మొక్కజొన్న, పచ్చిబుట్ట, కొత్తిమీర, క్రయ విక్రయాలను పరిశీలించారు. పచ్చిబుట్ట సాగు, దిగుబడులు, గిట్టుబాటు ధరను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల మల్లారెడ్డి, కొమురయ్య, వెల్మ రాంరెడ్డి, మర్రి శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సైదయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆసియన్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు

మల్లికార్జున్ ఎంపిక



ఆర్మూర్ రూరల్: మండలంలోని సుర్బిర్యాల్ గ్రామానికి చెందిన పల్లికొండ మల్లికార్జున్ ఆసియన్ త్రోబాల్ క్లబ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ త్రోబాల్ క్లబ్ పురుషుల జట్టుకు ఈయన ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. మలేషియాలో ఈ నెల 28 నుంచి జరుగనున్న పోటీల్లో వివిధ దేశాలకు చెందిన త్రోబాల్ క్లబ్‌లు పాల్గొంటాయన్నారు. మన దేశం నుంచి హైదరాబాద్, బెంగుళూర్ త్రోబాల్ క్లబ్‌లతోపాటు ఢిల్లీకి చెందిన మాన్ స్పోర్ట్స్ క్లబ్ పాల్గొంటున్నాయని వివరించారు.

రేపు జిల్లాస్థాయి సిక్స్ ఏ సైడ్ హాకీ టోర్నీ

ఆర్మూర్ రూరల్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మామిడిపల్లి మానస హైస్కూల్‌లో ఈ నెల 29న అండర్-16 బాల, బాలికల సిక్స్ ఏ సైడ్ జిల్లాస్థాయి హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, విద్యాసాగర్‌రెడ్డి, హనుమంతు, మానస గణేష్ తెలిపారు. ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జిల్లాలోని పాఠశాల స్థాయి క్రీడాకారులు ఉదయం తొమ్మిది గంటలకు హాజరుకావాలన్నారు. జిల్లా హాకీ సంఘం, అంబేద్కర్ యూత్ బ్రాహ్మణ్‌పల్లి సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు జరుగుతున్నాయన్నారు.

వైభవంగా సాగుతున్న జెండా బాలాజీ ఉత్సవాలు



జెండాకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఉత్సవమూర్తులు



దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

నిజామాబాద్ కల్చరల్: ప్రసిద్ధ శ్రీ వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్న స్థానిక జెండా బాలాజీ మందిర్‌లో జాతర ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గత సోమవారం ఆలయ వంశపారంపర్య అర్చకులు, సంగ్వాయి వంశీకులు జెండాకు పూజలు నిర్వహించి, జెండా బాలాజీ మందిర్‌లో ప్రతిష్ఠించారు. శ్రీదేవి, భూదేవి సహిత శ్రీనివాసుడికి ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడికి పంచామృతాభిషేకం, విశేష పుష్పార్చన నిర్వహించారు. శ్రీనివాసుడికి అష్టోత్తర శతనామార్చన, మంత్రపుష్పాన్ని వేదపండితులు సమర్పించుకున్నారు. అనంతరం భక్తులు శ్రీనివాసుడిని, జెండాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు తమ కోరికలు తీరినందుకు స్వామికి చక్కెర మొక్కును సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజాచార్యులు, అజయ్‌సంగ్వాయి, సంజుసంగ్వాయి, గంగాధర్‌శర్మ, వాసుదేవ్‌శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి రవీందర్‌గుప్త, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, మాజీ చైర్మన్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం నుంచే స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా మారింది. భక్తులు స్వామిని, జెండాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడ్డికాసులవాడా.. శ్రీనివాసా.. గోవిందా .. మా కష్టాలను తొలగించి, మా కోరికలు తీర్చు తండ్రీ.. అంటూ శ్రీనివాసుడిని వేడుకున్నారు. తమ కోర్కెలను స్వామికి విన్నవించుకున్నారు. పలువురు భక్తులు స్వామికి ఓడి బియ్యం, మహాలక్ష్మి అమ్మవారికి సారెను సమర్పించుకున్నారు.

నిండుకుండలా పోచారం ప్రాజెక్టు

- పొంగిపొరలేందుకు సిద్ధం
- ఆయకట్టు రైతుల్లో హర్షం

నాగిరెడ్డిపేట: ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు నీటితో నిండి, నిండుకుండలా దర్శనమిస్తోంది. పోచారం ప్రాజెక్టు పొంగి పొరలేందుకు కేవలం మూడు ఇంచీల నీరు మాత్రమే తక్కువవుంది. పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 20.5 అడుగులు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 20.2 అడుగులకు నీరు చేరింది. పోచారం ప్రాజెక్టు సామర్థ్యం 1.82 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 1.79 టీఎంసీల నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. పోచారం ప్రాజెక్టులోకి ప్రస్తుతం లింగంపేట వాగుద్వారా 2,800ల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా శుక్రవారం పంటసాగు కోసం నీటిని విడుదల చేశారు. ఈ ప్రధాన కాలువ ద్వారా ప్రస్తుతం 200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తుండగా, ప్రాజెక్టులోకి వరద నీరు ఉధృతంగా వచ్చి చేరుతుంది. ప్రాజెక్టులో వరద నీరు భారీగా వస్తున్నందున ఆదివారం రాత్రికిగానీ, సోమవారం తెల్లవారైనా పోచారం ప్రాజెక్టు పూర్తిగా నిండి పొంగిపొరలే సూచనలున్నాయి. గతేడాదితో పోలిస్తే 23 సెప్టెంబరున ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొరలింది. దీంతో గతేడాది ప్రాజెక్టు ఆయకట్టుకు చెందిన ఏజోన్ రైతులకు నీటిని అందించారు. దీంతో ఏజోన్‌కు చెందిన మండలంలోని భూములు సుమారు ఆరు వేల ఎకరాల వరకు రైతులు వరి పంటను సాగు చేశారు. పోచారం ప్రాజెక్టును గత నిజాం ప్రభుత్వం 1822 సంవత్సరంలో నిర్మించింది. నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు వరప్రదాయిని అయిన ఈ ప్రాజెక్టు ద్వారా రెండు మండలాలకు చెందిన వివిధ గ్రామాలకు చెందిన సుమారు 15వేల ఎకరాల వరకు పంటలు సాగుచేస్తుంటారు. ఈ మండలాలకు పోచారం ప్రాజెక్టు ప్రధాన ఆధారం. ఇటీవల వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఆయకట్టు భూములన్నీ బీడుగా మారగా, కొన్ని గ్రామాల రైతులు ఆయకట్టు కింద చెరువుల ఆధారంతో వరి పంటను సాగుచేశారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో వరుణదేవుడు కరుణించడంతో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు నీటితో నిండింది. ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని రైతులు అధికారులను కోరడంతో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా నీటి పారుదల అధికారులు ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టు భూములకు నీటిని విడుదల చేశారు. ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి ప్రాజెక్టును సందర్శించి నీటిమట్టాన్ని పరిశీలించారు. ఇదిలావుండగా, పర్యాటకుల రాక కూడా క్రమంగా పెరుగుతుంది.



నిండుకుండలా కనిపిస్తున్న పోచారం ప్రాజెక్టు

ఆంధ్రజ్యోతి
నిజామాబాద్ అర్బన్
5
నిజామాబాద్ । సోమవారం 28 ఆగస్టు 2017
నిజామాబాద్ దక్షిణం । నిజామాబాద్ ఉత్తరం

బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిషన్‌గౌడ్



పెద్దబజార్: కోయేడి కిషన్‌గౌడ్‌ను అను నన్ను బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు రమేశ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆదివారం బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకులు నాయకత్వంలో జరిగిన యువజన సంఘం కమిటీ ఎన్నిక ప్రకటనలో తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బీసీ యువతకు ఐక్యపరిచి బీసీల సాధనకై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేశ్ గౌడ్, వెంకులు, మిగతావారికి కృతజ్ఞతలు తెలిపారు.

సెప్టెంబరు17న విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి

◆ బీజేపీ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

పెద్దబజార్: సెప్టెంబరు 17న విమోచన దినాన్ని అధికారికంగా జరపాలని బీజేపీ జాతీయ నాయుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని వర్ని రోడ్‌లో గల గుజరాత్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ ఐదో జోన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంతో పాటు మున్సిపల్ కార్పోరేషన్‌ను కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారిని అందులో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందన్నారు. పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కార్య విస్తారక్ యోజన ఇంటింటికీ మోది గడప గడపకు బీజేపీ తదితర కార్యక్రమాల ద్వారా పథకాలను ఇప్పటికే ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయిస్తే వాటిని తాము కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేసుకుంటుందని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు శ్రమించినప్పుడే పార్టీ బలోపేతమవుతుందన్నారు. సెప్టెంబర్ 17న కేంద్రహోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నిజామాబాద్ జిల్లాకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వియోచన దిన జెండాను ఎగురవేస్తారన్నారు. అనంతరం ఐదో జోన్ ప్రధాన కార్యదర్శి కొత్మీర్‌కర్ సాయిరెడ్డి రాజకీయ తీర్మాణాన్ని ప్రవేశపెట్టారని స్థానికంగా జోన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పార్టీ నగర అధ్యక్షుడు యెండల సుధాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు, స్వామియాదవ్, జెశ్వంత్, మచ్చల్ శ్రీనివాస్, నరేందర్, రవికుమార్, రోషన్, సత్యం, నరేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంచికంటి ధనుంజయ

‘అయ్యప్ప సేవయే పరామవధిగా ఉండాలి’

నిజామాబాద్ కల్చరల్: అయ్యప్ప భక్తులు అయ్యప్ప సేవయే పరమావధిగా నడుచుకోవాలని శబరిమల అయ్యప్ప సేవా సమాజం రాష్ట్ర అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ అన్నారు. ఆదివారం వినాయక్‌నగర్‌లోని వాసవి యువజన సంఘం సమావేశం హాల్‌లో శబరిమల అయ్యప్ప సమాజం ఇందూరు జిల్లా ప్రధానకార్యదర్శి పాల్తి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు ఎన్నో నియమ నిష్టలతో దీక్షను చేపడతారని అన్నారు. ప్రతీ ఒక్కరు అయ్యప్ప దీక్షలాగా ఉండాలని కోరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాయిని బుచ్చిరెడ్డి, గుండయ్య, బిగాల కృష్ణమూర్తి, ఆకుల శ్రీశైలం, అంజయ్య, రాజు గురుస్వామి, ఉమాపతి, కృష్ణ, నరేందర్‌రెడ్డి, విఠల్ యాదవ్, పాల్ది రాజు, లక్ష్మన్, తదితర భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన మహాయజ్ఞం

నిజామాబాద్ కల్చరల్: నమో సుదర్శన నమోనమహః అంటు భక్తుల నామస్మరణల మధ్య సుదర్శన మహాయజ్ఞం వైభవంగా సాగింది. ఆదివారం నగరంలోని చక్రంగుడి లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో వేదపండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య సుదర్శన మహాయజ్ఞం జరిగింది. వేద పండితులు చక్రవర్తుల హయాగ్రీవాచార్యులు, భార్గవచార్యులు సుదర్శన శతకం పఠనం చేయగ అర్చకులు కందాళై నరసింహామూర్తి యజ్ఞ కృతిని చేశారు. శ్రీసూక్తం, పురుష సుక్తం, భూ, నళా సుక్తాలతో యజ్ఞం జరిపారు. సుదర్శన మహాయజ్ఞలో భాగంగా ముందుగా ఆలయంలోని స్థాపితా దేవతలకు షోడష ఉపచారపూజలను చేశారు. భక్తులు సుదర్శన, శ్రీదేవి, భూదేవి సహిత శ్రీనివాసుడికి పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కందాళై వినోద్‌కుమార్, కలకుంట్లనరసింహాచార్యులు, కందాళై విజయ్‌భూషన్, సముద్రాల రామాచార్యులు, గోవర్ధనం కష్ణమాచార్యులు, కలకుంట్ల శ్రీధరాచార్యులు, రోహితాచార్యులు, శ్రీనివాసమూర్తి, మహేశ్‌గుప్త, గంగాధర్‌గుప్త, నరేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేదోక్తంగా గణపతి వ్రతం, హోమం

నిజామాబాద్ కల్చరల్: నగరంలో కొలువైయున్న సార్వజనిక్ గణపతి ఆలయంలో ఆదివారం వేద పండితులు వేదోక్తంగా గణపతి వ్రతం, హోమం నిర్వ హించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉద యం గణపతి అధర్వణ శీర్షంతో అభిషేకం, పుష్ప, గురిక పూజలను అర్చకులు జరిపారు. అనంతరం గణపతికి వేదమంత్రాలతో గణపతి వ్రతంను హోమాన్ని నిర్వహించారు. గణపతి అధర్వణ శీర్షం, అష్టోత్తర శతనామాలతో పాటు శ్రీ సూక్తం, పురుషసుక్త హోమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు వేలేటి పశుపతిశర్మ, రామకృష్ణశర్మ, కృష్ణప్రసాద్‌శర్మ, రఘుశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

‘మొక్కలు నాటడం అందరి బాధ్యత’

నిజామాబాద్ అర్బన్: రాష్ట్రంలో కొనసాగుతున్న మూడో విడత హరిత హార కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని కంఠేశ్వర్‌లో గల పాలిటెక్నిక్ కళాశాల మైదా నంలో విశ్రాంత ఉపాధ్యా యుడు వన్నెలదాస్ లింబాద్రి కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యా వరణ మిత్రులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న లింబాద్రి

ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలి

◆ రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్



ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

పెద్దబజార్: ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్య మించాలని రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని టీఎన్‌జీవోస్ భవనంలో జిల్లా రజక ఐక్య వేదిక ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ హాజరై ఆయన మాట్లా డుతూ జాతి అభివృద్ధికి అక్షరాస్యతే ఆయుధం అందుకే ఆమ పిల్లలను విధిగా చదివించాలన్నారు. మహిళలు ఆర్థిక స్వావ లంభనకై ప్రభుత్వ పథకాలను వినియోగించకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దమ్మన్నస్వామి, ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షులు కిషన్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు ఆలూరు గంగారాం, శ్రీనివాస్, శంకర్, ముఖ్య సలహాదారు భారత్ చంద్ర మల్లయ్య, నిజామాబాద్ టౌన్ అధ్యక్షులు భూమేశ్, జిల్లా కమిటి నాయకులు నారాయణరావు, నర్సయ్య, రాంచందర్, రాజు, సంతోష్, మహిళ ప్రతినిధులు లీలాసురేశ్, శ్రీలత, పద్మ, రమాదేవి, సుజాత వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లా రజక మహిళా కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షురాలిగా లీలా సురేశ్, ప్రధాన కార్యదర్శిగా తులసి, కోశాధి కారి గంగ రాజుల రమాదేవి, అధికారి ప్రతినిధిగా దొన్కంటి పుష్పవతి, కో-ఆర్డినేటర్‌గా నల్లకంటి శ్రీలతలు ఎన్నికయ్యారు.

ఘనంగా బీపీ మండల్ 99వ జయంతి

పెద్దబజార్: బీపీ మండల్ 99వ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీల పాలిట మరో అంబే ద్కర్‌గా బీపీ మండల్‌ని చెప్పుకుంటారని ఆయన అన్నారు. బీపీ మండల్ వెనుకబడిన జాతులవారీ సంక్షేమానికి కృషి చేశారన్నారు. దేశ సంపదను సృష్టించేది బహుజనులే గొప్పవరన్నారు. కుట్రలు, కుతంత్రాలతో సాగుతున్న మోసాన్ని గుర్తించిన బీపీ మండల్ చేసేది మేమైతే మేసేది మీరా అని ప్రశ్నించాడని ఆయన గుర్తుచేశారు. వెనుకడిన జాతుల కష్టాలను ఓబీసీ రిజర్వేషన్ ద్వారా బీపీ మండల్ భవిష్యత్తును ప్రసాదించాడన్నారు. దేశంలో వెనుకబడిన జాతులకు బరోసా ఇచ్చిన అభినవ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. వెనుకబడిన కులాల సంక్షేమానికి రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని ఆయన పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో బూస ఆంజనేయులు, లక్ష్మీ నారాయణ, ఆకుల ప్రసాద్, శంకర్, దేవేందర్, నారాయణ రెడ్డి, గంగా కిషన్, బంటు లక్ష్మణ్ పాల్గొన్నారు.



బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీసీ సంఘ ప్రతినిధులు

వినాయక చవితి సందర్భంగా కంట్రోల్ రూం

ఖిల్లా: నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా ప్రజల సౌకర్యార్థం సిపి కార్తికేయ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యం ప్రతి రోజు 24గంటలపాటు అందుబాటులో ఉంటుందన్నా రు. చవితి ఉత్సవాలు శాంతియుతవాతా వరణం లో ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సూచనలు, సమస్యల కోసం ఈ కంట్రోల్ రూం కి ఫోన్ ద్వారా సమాచారం తెలియ జేయాలన్నారు. ఫోన్ నెంబర్లు 100, 94906- 18000 నంబర్లకు తెలియజేయాలన్నారు.

గౌతమి కళా సంస్థ బ్రహ్మయ్యకు ఘనంగా నివాళ్లు



బ్రహ్మయ్యకు నివాళు అర్పిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: గౌతమి కళా సంస్థ కళాకారుడు రూపశిల్పి బ్రహ్మయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం మాణిక్‌భవాన్ పాఠశాలలో నిర్వహించిన సంతాప సభలో వక్తలు బ్రహ్మయ్య సేవలను కొనియాడారు. బ్రహ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కళాకారుడిగా అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పురస్కారాలు అందుకున్న రూపశిల్పి అన్నారు. ఈ కార్యక్రమంలో మురళిగుప్త, జగదీశ్వర్‌రావుగుప్త, నాగ భూషణం గుప్త, శాంతికుమార్, గంగాధర్, వినోద్‌కుమార్‌గుప్త, సాయన్న, పోశెట్టి, చంద్ర ప్రకాశ్, తన్మయ్, డాక్టర్ రామ్మోహన్‌రావు, వీపీ చందన్‌రావు స్నేహమయి ప్రకాశ్, విజయరామరాజు, నరేశ్, శారద, సురేశ్, రవిశ్రీ, రఘు పాల్గొన్నారు.

గాయత్రీ మహిళా గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

నిజామాబాద్ కల్చరల్: గాయత్రీనగర్‌లోని గాయత్రీ మహిళా గణేష్ మండలి వద్ద తుమ్మ నవీన్, లావణ్య దంపతులు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వరూప, అనసూయ, స్వప్న, చిన్ను, స్వాతి పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా జవహర్ నాయక్



ధర్పల్లి: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన జవహర్ నాయక్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం జవహర్ నాయక్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ జవహర్ నాయక్‌ను నియమిస్తూ జిల్లా కమిటీకి ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలో పార్టీ పటిష్టతకు తన వంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా జవహర్ నాయక్ అన్నారు. తనపై రాష్ట్ర నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషిచేస్తానన్నారు. తన నియామకానికి కృషిచేసిన అధ్యక్షుడు పల్లె గంగారెడ్డికి, ఇన్‌చార్జి ఆనంద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గణనాథులకు పూజలు

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుతున్నారు. ఆదివారం గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జక్రాన్‌పల్లిలో పద్మశాలి సంఘం సభ్యులు ప్రతిష్ఠించిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భోజన్న, జక్రాన్‌పల్లి, బ్రాహ్మణ్‌పల్లి, మనోహరబాద్ ఉప సర్పంచ్‌లు కె.నర్సారెడ్డి, శేఖర్, సురేశ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్‌ఖాన్, టిఆర్ఎస్ నాయకులు జితేందర్ నాయక్, చిన్న గంగన్న, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు ప్రసాద్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మండలంలోని అర్గుల్ గ్రామంలో స్నేహాయూత్ సభ్యులు ప్రతిష్ఠించిన గణేష్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ గంగాధర్, స్నేహాయూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల్లో ఆదివారం గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని మిట్టాపల్లి, నర్సింగాపూర్, రాంపూర్, మల్లాపూర్, ఇందల్‌వాయి, గన్నారం, నడిపల్లి, అంక్సాన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో గణపతి మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

.. పూజలు

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణేష్ మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం మండలంలోని బోర్గాం(పి) సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికి కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఠాణాకుర్దు, మోపాల్, కంజర్, కులాస్‌పూర్, బాడ్సీ, చిన్నాపూర్, నర్సింగ్ పల్లి, ముదక్‌పల్లి, మంచిప్ప, సిర్పూర్, న్యాల్‌కల్, కాల్పోల్, ఎల్లమ్మకుంట గ్రామాల్లో గణేష్ విగ్రహాలను యువకులు, గ్రామ పెద్దలు ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాల వద్ద గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



జక్రాన్‌పల్లి, బోర్గాంలలో గణేషుడికి పూజలు చేస్తున్న భక్తులు



లక్ష్మీగణపతి ఆలయంలో ..

మోపాల్: మండలంలోని బోర్గాం(పి) గ్రామ పంచాయతి పరిధిలోని లక్ష్మీగణపతి ఆలయంలో వినాయకచవితి సందర్భంగా అరుణ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు ని ర్వహిస్తున్నారు. ఆదివారం సకలకార్య దిష్టి, తీర్థసేవాను చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 3వేల మంది హాజరయ్యారు. ప్రతీ వారంలో ఆదివారం, శుక్రవారం, మంగళ వారాల్లో తీర్థ సేవా కార్య క్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

కమలాపూర్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి ఎంపీ రాక

డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్ గ్రామ శివారులో ఇటీవల కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు ఈ నెల 30న ఉదయం 11గంటలకు పార్లమెంట్ సభ్యురాలు కవిత ప్రారంభోత్సవం చేయనున్నారని సర్పంచ్ వనిత, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ తెలిపారు. సబ్‌స్టేషన్ పూర్తిగా నిర్మాణం అయిన కారణంగా ప్రారంభోత్సవం చేసి అందుబాటులోకి తేనున్నారని వారు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సమావేశంలో ఎంపీ కవిత పాల్గొంటారని ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో మర్రి సురేందర్ కోరారు. గైర్హాజరయ్యే అధికారులు, ప్రజాప్రతినిధులపై తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎంపీ కవిత సభను విజయవంతం చేయాలి

- టీఆర్ఎస్ జిల్లా నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ జిల్లా నాయకులు

డిచ్‌పల్లి: ఈ నెల 30న డిచ్‌పల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా హజరవుతున్న నిజామాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌ల బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు కులాచారి దినేశ్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం సబ్‌స్టేషన్ వద్ద కమలాపూర్, నర్సింగాపూర్, బీబీపూర్ గ్రామాల ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి దినేశ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దినేశ్‌కుమార్ మాట్లాడుతూ డిచ్‌పల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్దన్‌లు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని 30న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నల్లవెల్లి సాయిలు, నడ్పన్న, సుందర్‌సింగ్, బలరాం, రాజేశ్వర్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, టీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో క్రీడలూ ఒక భాగమే

- బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య



మాట్లాడుతున్న కమాండెంట్

డిచ్‌పల్లి: తెలంగాణ ఏడో బెటాలియన్ పోలీసులు ఒకవైపు శాంతి భద్రత పరిరక్షణకు కృషిచేస్తూ విరామ సమయంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో కూడా చక్కగా రాణించి తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమని, పోలీసులకు విధి నిర్వాహణలో ఒక భాగమేనని కమాండెంట్ సాంబయ్య పేర్కొన్నారు. గత రెండు రోజులుగా తెలంగాణ ఏడో పోలీస్ బెటాలియన్‌లో సిబ్బందికి వాలిబాల్ పోటీలు నిర్వహించగా మహిళలకు రంగోళి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. రంగోళి పోటీల్లో పాల్గొన్న మహిళలను కమాండెంట్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ ప్రచార విభాగం ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ ప్రారంభించిన సంకల్పంతో సాధిద్దాం అనే అంశంతో బెటాలియన్ మహిళ లు రంగోళి పోటీల్లో పెద్దసంఖ్యలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు రమణరావు, దేవీదాస్, సంజీవ్‌రెడ్డి, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీ బిడ్డ క్షేమం

డిచ్‌పల్లి: ఇందల్‌వాయి మండలంలోని రుప్లానాయక్ తండాకు చెందిన మేఘ లావణ్య రాజేశ్ దంపతులకు లావణ్యకు పురిటి నొప్పులు ఆదివారం మధ్యాహ్నం అధికం కావడంతో 108 అంబులెన్స్‌లోనే బీబీపూర్ తండా వద్ద లావణ్య ప్రసవించింది. తల్లి మగబిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని వీరిని డిచ్‌పల్లి 30పడకల ఆసుపత్రిలో వైద్యం కోసం చేర్పించామని మహేందర్, 108 సిబ్బంది కిషన్ విలేకరులకు తెలిపారు.

నేడు రెండు మండలాల బీజేపీ కార్యకర్తల సమావేశం

డిచ్‌పల్లి: రూరల్ నియోజక వర్గంలోని డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి మండలాల బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం సోమవారం మెంట్రాజ్‌పల్లి, కేశ్‌పల్లి గంగారెడ్డి ఫాంహౌజ్‌లో 10గంటలకు జరుగుతుందని గడ్డం ఆనంద్‌రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నాయకులు యెండల లక్ష్మీనారాయణ, ఆలూర్ గంగారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.

పంచాయతీలుగా మారనున్న పది తండాలు

- ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్

డిచ్‌పల్లి: టీఆర్ఎస్ ప్రభుత్వం 500 జనాభా కలిగిన గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చేందుకు ఉత్త ర్వులు జారీ చేసిందని ఇందులో డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లో 10 గిరిజన తాండాలు గ్రామ పంచాయతీలుగా మారిపోనున్నాయని ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో చంద్రయాన్‌పల్లి పరిధిలో స్కూల్ తండా, దూస్‌గాం ప్రరిధిలో నక్కలగుట్ట తండా, గన్నారం పరిధిలో రూప్లానాయక్, మేగ్యానాయక్, కొరట్‌పల్లిలో కొరట్‌పల్లి తండా, మెంట్రాజ్‌పల్లిలో నాకాతండా, వెస్లీతండా, మిట్టపల్లిలో మిట్టపల్లి తండా, నడిపల్లిలో నడిపల్లి తండా, సాంపల్లిలో సాంపల్లితండాలు గ్రామ పంచాయతీలుగా మారబోనున్నాయని ఆయన తెలిపారు.

భారీ వర్షంతో జలకళను సంతరించుకున్న చెరువులు

- రైతుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం



భారీ వర్షాలకు నీటితో కళకళలాడుతున్న చెరువు (ఇన్‌సెట్‌లో) ఇందల్‌వాయి చెరువులోకి పుష్కలంగా వచ్చిచేరుతున్న వర్షం నీరు

డిచ్‌పల్లి: రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి, ఇందల్‌వాయి చెరువులు జలకళ సంతరించుకున్నాయి. గాంధారి, సదాశివనగర్ ప్రాంతాల నుంచి విపరీతంగా వస్తున్న వర్షం నీరు ఈ చెరు వుల్లో వర్షం నీరు వచ్చి చేరడానికి కారణమవుతుంది. నిన్నటి వరకు అడుగంటిన చెరవులు ఒకేసారి నీటితో నిండడంతో రైతుల ఆనందానికి అవధులు లేవు. నిన్న మొన్నటివరకు పంటలపై ఆశలు వదులుకున్న రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అంతేకాకుండా అడుగంటిన వ్యవసాయ బోరుల నీరు కూడా సమృద్ధిగా ఇస్తున్నాయి. ఇందల్‌వాయి చిన్న వాగు వంతెన భారీ వర్షాలకు కొట్టుకు పోయిన విషయం తెలిసిందే. గన్నారంజోరనాథ్, నల్లవెల్లి, సిర్నాపల్లి చెరువులు కూడా 80శాతం నిండాయి.

సంకట విమోచన గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

బోధన్ టౌన్: పట్టణంలోని రాకాసిపేటలోనున్న సంకట విమోచన గణపతి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలావుండగా, శక్కర్‌నగర్‌లోని శ్రీరామదూత గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పంపరి నవీన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకుడు సురేష్ ఆత్మారాం మహరాజ్ హాజరుకానున్నారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఇంటర్వ్యూ

మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణపై అవగాహన



వెంకటేశ్వర్‌రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సీహెచ్‌సీ, నవీపేట

ఆంధ్రజ్యోతి: కీటక జనిత వ్యాధులు ఏ నెలలో అధికంగా సంభవిస్తాయి?

అధికారి: కీటక జనిత వ్యాధులు ప్రధానంగా జూన్ నుంచి డిసెంబరు వరకు వ్యాపిస్తుంటాయి. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణపై ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: కీటక జనిత వ్యాధుల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి?

అధికారి: కీటక జనిత వ్యాధుల నియంత్రణకు ప్రధానంగా పరిసర ప్రాంతాల్లో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా నివారణా చర్యలు చేపట్టాలి.

ఆంధ్రజ్యోతి: మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల సంభవిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

అధికారి: మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంభవించిన వెంటనే నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను సంప్రదించాలి. ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలితే పరిసర ప్రాంతాల్లో డీడీటీ, పెరిత్రమ్ వంటి ద్రావణాలను పిచికారీ చేయించడం జరుగుతుంది.

- నవీపేట

చెరువుల్లా మారిన కాలనీలు

● చిరుజల్లులకే రోడ్లపై నిలుస్తున్న నీరు ● అస్తవ్యస్తంగా డ్రైనేజీలు.. ఇళ్ల నిర్మాణాలు



పట్టణంలోని రోడ్లపై నిలిచిన వర్షపు నీరు



చెరువును తలపిస్తున్న శర్బత్‌కెనాల్ రోడ్డు

బోధన్: పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు అస్తవ్యస్తంగా మారాయి. ఏ ఒక్క కాలనీకీ లేఅవుట్ లేకపోవడం, మున్సిపల్ అనుమతులు లేకుండానే ఇళ్ల నిర్మాణాలు అడ్డదిడ్డంగా చేపడుతుండటం ప్రజలకు శాపంగా మారింది. చిరుజల్లులు కురిస్తే రోడ్లపై నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. అస్తవ్యస్తంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలతో కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి. పట్టణంలోని ఏ కాలనీకి వెళ్లినా ఏది రోడ్డో.. ఏది డ్రైనేజీయో.. తెలియని దుస్థితి నెలకొంది. పట్టణంలో ప్రస్తుత వర్షాలకు రోడ్లపైనే నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నా, ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం కనీసం స్పందించడం లేదు.

● చెరువులను తలపిస్తున్న కొత్త కాలనీలు..

పట్టణంలో కొత్తగా వెలుస్తున్న కాలనీలన్నీ వర్షాకాలం వస్తే చెరువులను తలపిస్తున్నాయి. అడ్డగోలుగా, లేఅవుట్ లేకుండా ప్లాట్లు ఏర్పాటుచేసి విక్రయాలు చేపట్టడం, అక్కడే ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండటం ఈ తంతుకు కారణమవుతుంది. పట్టణంలోని సరస్వతీనగర్, వెంకటేశ్వర కాలనీ, అనిల్‌టాకీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటైన మరో కాలనీ, ఆర్టీసీ డిపో వెనుకభాగంలోనున్న కొత్త కాలనీలతోపాటు శ్రీనివాస్ థియేటర్ రోడ్డులోని కొత్త కాలనీల్లో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. ఇవన్నీ ఇటీవల రెండు, మూడేళ్ల కాలంలో ఏర్పాటుకాగా, ఇక్కడ ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మొక్కుబడిగానే ఉన్నాయి. లేఅవుట్ లేకుండానే అడ్డగోలుగా ఏర్పాటుచేసిన కాలనీలు కావడంతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేవు. వర్షాకాలం వస్తే మురుగునీటితోపాటు నీరు బయటకు పోలేని పరిస్థితి ఏర్పడింది. కాలనీలో ఇళ్ల చుట్టూ, రోడ్లపైన వర్షపునీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి.

● శర్బత్ కెనాల్, పాత బోధన్‌లోనూ..

పట్టణంలోని శర్బత్‌కెనాల్ రోడ్డు పరిస్థితి మరీ దయనీయంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా చెరువును తలపిస్తుంది. మోకాలిలోతు నీటితో దర్శనమిస్తుంది. ఈ రోడ్డులోని బాలికల వసతి గృహం ఎదుట పరిస్థితులు భయానకంగా మారుతున్నాయి. వర్షం కురిస్తే శర్బత్ కెనాల్ రోడ్డులో రాకపోకలు నిలిచిపోతున్నాయి. పాత బోధన్‌లోని పలు కాలనీల్లో డ్రైనేజీలు మూసుకుపోవడంతో వర్షపునీరు బయటకుపోయే పరిస్థితుల్లేవు. చిన్నపాటి వర్షాలకే చెరువులను తలపిస్తున్న రోడ్లు భారీ వర్షాలకు ఎలా మారుతాయో మున్సిపల్ పాలకులు, అధికారులే తెలుసుకోవాలి.

'మదర్ థెరిసా అడుగుజాడల్లో నడవాలి'

బోధన్ టౌన్: సామాజిక సేవా కార్యకర్తగా గుర్తింపు పొందిన మదర్ థెరిసాను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకుని, ఆమె అడుగుజాడల్లో నడవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ భవానీ ప్రతినిధులు అన్నారు. మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ ప్రతినిధులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. లయన్స్ ప్రతినిధులు ఐఆర్.చక్రవర్తి, పావులూరి వెంకటేశ్వర్‌రావు, హీరామన్, సాయిలు, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరాన వర్ష యాగం

రెంజల్: మండలంలోని కందకుర్తి గోదావరి తీరన బాన్సువాడకు చెందిన ఆనందకృష్ణస్వామి ఆధ్వర్యంలో ఆదివారం వర్షయాగాన్ని నిర్వహించారు. ఈ యాగం ద్వారా వర్షాలు బాగా కురుస్తాయని, లోక కల్యాణార్థం ఈ యాగం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గోదావరి ఒడ్డునున్న అయోధ్య శ్రీరామ ఆశ్రమంలో ఈ యాగాన్ని నిర్వహించారు. యాగానికి కావాల్సిన సౌకర్యాలను గ్రామస్థులు ఏర్పాటుచేశారు. ఆయనతోపాటు రాణస్వామి పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

కోటగిరి: కోటగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అత్తరుద్దీన్ తెలిపారు. ఎంపీపీ సులోచన అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

'మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం'

రెంజల్: మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను నెరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు ఆనంద్‌రెడ్డి అన్నారు. మండలంలోని సాటాపూర్‌లో ఆదివారం జరిగిన మండలస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం ప్రజలకు తెలియజేయడం లేదని, ఈ విషయంపై నేరుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా సెప్టెంబరు ఏడో తేదీన నిజామాబాద్‌కు వస్తున్నారన్నారు. నిజామాబాద్‌లో రెండులక్షల మందితో సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. ఒక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే బీజేపీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయన్నారు. పార్టీ ఆదేశిస్తే తాను కూడా బోధన్ నుంచి బీజేపీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అడ్లూరి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్, నితిన్, యోగి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్, రుబెల్లాపై ప్రచారం అభినందనీయం

● సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్

బోధన్ రూరల్: మీజిల్స్, రుబెల్లాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ చేస్తున్న కృషి అభినందనీయమని సబ్‌కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధిపై అవగాహన కల్పించే ప్రచార పోస్టర్లను ఆదివారం సబ్‌కలెక్టర్ ఆవిష్కరించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్ సేవా, ఏకచక్ర, ఎడపల్లి, వర్ని, శక్కర్‌నగర్, భవానీ, కోటగిరి ఆధ్వర్యంలో పోస్టర్ల ద్వారా ప్రచారం కల్పించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకంలో లయన్స్ ప్రతినిధులు భాగస్వాములు కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఐఆర్.చక్రవర్తి, బసవేశ్వర్‌రావు, నర్సయ్య, సూర్యనారాయణ, శ్రీనివాసచారి, కొడాలి కిషోర్‌కుమార్, శ్రీనివాస్‌రావు, సుబ్బారావు, సల్మాన్ రాజు, థామసయ్య, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'యువకులు సామాజిక సేవలో పాల్గొనాలి'

నవీపేట/బోధన్/ఎడపల్లి/రెంజల్: యువకులు సామాజిక సేవలో పాల్గొని పేద ప్రజలకు సేవ చేయాలని తెలంగాణ సామాజిక పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఉప్పు సంతోష్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం పలువురు యువకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, యువకులు పేదప్రజలను ఆదుకోవడంలో ముందుండాలన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలోనున్నవారికి సహాయం చేసిన వారమవుతామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నిఖిలేష్, మోస్రా సతీష్, శివప్రసాద్, జావీద్, డాంగే సతీష్, నారాయణ, శ్రావణ్, దేవరాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పు సంతోష్ పేరిట అర్చన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు బీర్కూర్ బుజ్జి, పెద్దకాపు సాయిలు, మాసుల శ్రీనివాస్, ఏశాల సురేందర్, బొగ్గుల రవీందర్, ఎంఎల్.బాబు, ఒడ్డెన్న, మందర్నా రవి, భవానీపేట్ గంగాధర్ పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఎడపల్లి ఎస్ఐ ఆసిఫ్, ఎంపీటీసీలు జక్కు పోశెట్టి, ఆకుల శ్రీనివాస్, రెడ్‌క్రాస్ మండల కన్వీనర్ మల్లెపూల శ్రీనివాస్, భారీ, ప్రవీణ్, కేదార్‌నాథ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యువజన సంఘాల అధ్యక్షుడు కన్నయ్యగౌడ్, నగేష్‌గౌడ్ పాల్గొన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో పండ్లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఆర్మూర్ గంగాధర్ (లడ్డు), బీపీ గంగాధర్, చందూరు సంతోష్, ఆర్మూర్ సంజీవ్, భూమన్న, యోగి తదితరులు పాల్గొన్నారు.



నవీపేట ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేస్తున్న ఉప్పు సంతోష్

కాంగ్రెస్ బూత్ కమిటీల ఎన్నిక

బోధన్ రూరల్: మండలంలోని ఆచన్‌పల్లి, చెక్కిక్యాంపు, శ్రీనివాస్‌నగర్, భవానీపేట్, సంగెం, మినార్‌పల్లి, ఊట్‌పల్లి, బెల్లాల్, ఎరాజ్‌పల్లి గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ బూత్‌కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఎంపీపీ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్, గణపతిరెడ్డి, నరేందర్‌రెడ్డి ఈ కమిటీలను ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబిరెడ్డి, వీరభద్రరావు, సురేందర్‌గౌడ్, సురేందర్, సంజీవ్‌రెడ్డి, ఉమాకాంత్ కులకర్ణి పాల్గొన్నారు.

బోధన్ టౌన్: బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను వివిధ వార్డుల్లో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడు గుణప్రసాద్, ఫ్లోర్‌లీడర్ అబీద్‌అలీసెట్ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నక్క లింగారెడ్డి, అబ్బగోని గంగాధర్, పూజారి లింగం, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని కుర్నాపల్లి, మంగళ్‌పాడ్, ఎడపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ బూత్‌కమిటీలను ఏర్పాటుచేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటయ్యాయి. మాజీ అధ్యక్షుడు ఎల్లయ్యయాదవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, బీసీసెల్ అధ్యక్షుడు పెర్క లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యుడు మొబీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఫర్హాన్, శ్రీధర్, శేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రవీణ్, సూరిబాబు, మచ్కూరి గంగాధర్, పాషా పాల్గొన్నారు.

బోధన్ డివిజన్‌లో భారీ వర్షం

బోధన్: డివిజన్ పరిధిలో ఆదివారం భారీ వర్షపాతం నమోదైంది. ఆదివారం సాయంత్రం ఐదుగంటల ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని వర్షం ప్రారంభమైంది. సుమారు రెండుగంటల పాటు ఎడతెరిపి లేని వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, మరోవైపు వర్షం కురియడంతో ఆదివారం సంతకు ఇక్కట్లు ఏర్పడ్డాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చెరువులు పూర్తిస్థాయిలో నిండటంతోపాటు వాగులు, వంకలు నీటితో పొంగిపొరలుతున్నాయి. పట్టణ శివారులోని పసుపువాగు, గుండ్లవాగు, నాగన్‌పల్లి వాగు, బర్దీపూర్‌వాగు వర్షపు నీటితో నిండాయి.

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	08462 - 220011
నిజామాబాద్	99592 26022
కామారెడ్డి	08468 - 220281
ఆర్మూర్	73828 43238

ఇంటర్వ్యూ

జెండా బాలాజీ ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



నాగరాజాచార్యులు, అర్చకుడు

ఆంధ్రజ్యోతి: జెండా జాతర ఉత్సవాలకోసం ఎలాంటి ఏర్పాట్లు చేశారు?

అర్చకుడు: జెండా జాతర ఉత్సవాలకోసం భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లా నలుమూలల నుంచేకాక పక్క జిల్లాల, రాష్ట్రాలనుంచి భక్తులు వస్తారు. అందుకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: జాతర ఎన్ని రోజుల పాటు జరుగుతుంది ?

అర్చకుడు: జాతర ఉత్సవాలు 15 రోజుల పాటు జరుగాతాయి. ప్రతీ రోజు ఆలయంలో జెండాకు, స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, విశేష కార్యక్రమాలు జరుగుతాయి.

ఆంధ్రజ్యోతి: ప్రతీ రోజు ఆలయంలో జరిగే పూజా విశేషాలు ?

అర్చకుడు: పదిహేను రోజులపాటు జెండా ఉత్సవాలను దేవదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యం కోసం జాతర పదిహేను రోజులపాటు ఉదయం 5 గంటల నుంచి నిరాటంకంగా రాత్రి 9 గంటల వరకు ఆలయాన్ని తెరచి ఉంచుతున్నాము.

ఆంధ్రజ్యోతి: జాతర ముగింపు ఉత్సవాలు ఏ రోజున జరుగుతాయి ?

అర్చకుడు: జెండా జాతర ఉత్సవాలు వచ్చేనెల 6వ తేది వరకు జరుగుతాయి. పౌర్ణమి రోజున సాయంత్రం 5గంటలకు ఆలయంలో జెండాకు పూజలు నిర్వహించి జెండాను విడిది కోసం పూలాంగ్ వాగువద్దకు తరలిస్తారు. జాతర మరుసటి రోజున ఆలయంలో చక్రతీర్థం జరుగుతుంది. -నిజామాబాద్ కల్చరల్

ఎల్‌జీ షోరూంలో బంపర్ డ్రా

పెద్దబజార్: వినాయక్‌నగర్‌లోని ఎల్‌జీ షోరూంలో ఆదివారం బంపర్ డ్రాను నిర్వహించినట్లు ఆర్ఆర్ సంస్థ నిర్వాహకులు రామారావ్ తెలిపారు. ప్రతీ సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వినియోగదారుల నుంచి 7వందల కూపన్‌లు వచ్చాయని అందులో పది మందికి బహుమతులు వినియోగదారులు గెలుచుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో దసరా, దీపావళి పండుగలు సమీపిస్తుండడంతో మెగా బంపర్ డ్రాను నిర్వహిస్తామన్నారు. ప్రతీ వస్తువుపైన డిస్కంట్ ఆఫర్‌లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ మహశ్, బద్రి, సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం ఓబీసీలను వర్గీకరించడాన్ని స్వాగతిస్తున్నాం

◆ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్



మాట్లాడుతున్న బీసీ సంఘ ప్రతినిధులు

పెద్దబజార్: కేంద్రం ఓబీసీ వర్గాలను వర్గీకరించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. ఆదివారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీల పట్ల సానుకూలంగా స్పందించి వర్గీకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని అభినందనీయమన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్‌ను మొత్తానికి ఎత్తివేయాలని ఆయన కోరారు. క్రిమిలేయర్‌ను 6లక్షల పరిధి నుంచి 8లక్షల పరిధికి పెంచడం సరికాదన్నారు. ఓబీసీ వర్గీకరణకు కనీసం ఏడాది సమయమివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బూస ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, ఆకుల ప్రసాద్, శంకర్, దేవేందర్, నారాయణరెడ్డి, గంగకిషన్, బంటు లక్ష్మన్, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గాయత్రీ మహాయజ్ఞం

నిజామాబాద్ కల్చరల్: ఇంటింటా గాయత్రి యజ్ఞంలో భాగంగా ఆదివారం శ్రీవాసవి ఆర్య వైశ్య సేవా సంఘం గౌతంనగర్ ఎన్‌జీవోస్ కాలనీలో నిర్వహించారు. స్వాతి నక్షత్రంలో శ్రీగణ పతి నవరాత్రులలో గణపయ్య సన్నిధిలో మాశెట్టి వెంకటేశం, లక్ష్మినారాయణగుప్త, సుధాకర్ గుప్త, హన్మాండ్లుగుప్త లక్ష్మన్‌గుప్త, యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమం చిరంజీవచార్యులు సమక్షంలో ప్రతీ రోజు జరుపబడునని తెలిపారు. ఈ సందర్భంగా యజ్ఞ విశిష్టతను భక్తులకు తెలియజేయాలని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వర్షాలు పుష్కలంగా కురవాలని, ప్రజలు క్షేమంగా ఉండాలని గాయత్రి యజ్ఞం చేయడం శ్రేయస్కరమన్నారు.

రక్తదానం.. మహాదానం

తెలంగాణ సామాజిక పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఉప్పు సంతోష్



రక్తదానం చేస్తున్న దృశ్యం

పెద్దబజార్: రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడినవారమవుతామని తెలంగాణ సామాజిక పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఉప్పు సంతోష్ అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో సుమారు 200 మంది ఆయన అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బూస ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్ పాల్గొన్నారు.

‘సామాజిక తెలంగాణ స్థాపనే టామస్ లక్ష్యం’

పెద్దబజార్: సామాజిక తెలంగాణ స్థాపననే టామస్ లక్ష్య మని ప్రజా సంఘాల ఐక్యవేదిక టామస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్ అన్నారు. ఆదివారం నగరంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక టామస్ ఫొరంకు పెద్దివెంకట్ రాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం సామాజిక న్యాయం రాష్ట్ర సమగ్రాభివృద్ధికోసం ఈ ఫొరం కృషిచేస్తుందని ప్రత్యామ్నయా అభి వృద్ధి నమూన అమలు కోసం ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం హక్కుల రక్షణ కోసం ప్రజలను సమీకరించి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు గంగాధర్, ఎంబీసీ నాయకులు దండి వెంకట్, శరత్, మైనార్టీ నాయకులు అనర్వర్‌ఖాన్, సాజిద్, కిషన్, కార్మిక సంఘాల నాయకులు గోవర్ధన్, ఇస్మాయిల్, నర్సింలు, వృత్తి సంఘాల నాయకులు శంకర్‌గౌడ్, గోవర్ధనచారి, మహిళా సంఘాల నాయకులు లత, సుజాత, విద్యార్థి నాయకులు అనిల్, ఫయిం, సూరి, సిర్ప లింగం పాల్గొన్నారు.

2,3 తేదీల్లో సదస్సు

పెద్దబజార్: ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ 10ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం సెప్టెంబరు 2,3 తేదీల్లో సదస్సునును నిర్వహిస్తున్నట్లు పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవి తెలిపారు. ఆదివారం వాటికి సంబంధించిన పోస్టర్లను నగరంలోని కోటగల్లీలోని జేసీఎస్ ప్రసాద్ లైబ్రరీలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల క్రితం పౌరహక్కుల సమన్వయ సంఘాలతో కలిసి ఈ సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే సదస్సులో వివిధ అంశాలపై చర్చలను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోటగల్లీలోని శ్రీనివాస్‌రావు, జలందర్, చిన్నయ్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో యోగా శిబిరం

నిజామాబాద్ కల్చరల్: ఆర్యసమాజ్ ఇందూరు ఆధ్వర్యంలో ఆది వారం ఉదయం 6గంటలకు పండిత లింబాద్రి యోగా శాస్త్రంలోని భక్తి పాదానికి సంబంధించిన సూత్రాలను ఓంకారంతో ప్రారంభించి ప్రవచించడం జరిగింది. నిత్యజీవితా సంఘటనలను తెలియజేస్తూ మంచి మార్గంలో ఎలా జీవించాలో తెలియజేశారు. ఆత్మను పరమత్మాతో జోడించిన పుడే లౌకిక సుఖాలను పొందగలుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ అధ్యక్షులు, వెంకట్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు చేస్తున్న అభ్యాసకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ